ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, మార్చి 12, 2026 | సంపుటి - 22 | సంచిక 165 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా

- రాజ్‌భవన్‌లో తెలుగులో ప్రమాణం
- సిఎం రేవంత్ తదితరుల హాజరు

2




## హాస్టళ్లపై గ్యాస్ సరఫరా ఎఫెక్ట్

### తగ్గిన ఫుడ్ ఐటమ్స్ సరఫరా

**హైదరాబాద్, నినాదం:** మిడిల్ ఈస్ట్‌లో యుద్ధ ప్రభావం హైదరాబాద్‌లోని హాస్టల్స్‌పై పడింది. ఇరాన్ ఇజ్రాయెల్ ఉద్రిక్తతల మధ్య గ్యాస్ సంక్షోభం వాటిల్లిన విషయం తెలిసిందే. దీంతో ప్రస్తుత హాస్టల్స్‌కు గ్యాస్ సరఫరా తగ్గింది. ఐటీ కారిడార్‌లో గ్యాస్ సరఫరా తగ్గడంతో ఫుడ్ ఐటమ్స్ తగ్గించారు. కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలవడంతో హాస్టల్ యాజమాన్యాలు ఆందోళనలో ఉన్నాయి.

2

## స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసంపై చర్చ

- విపక్ష నేతను మాట్లాడకుండా అడ్డుకున్నారన్న రాహుల్
- స్పీకర్‌ను అవమానించినా భరించారన్న రవిశంకర్ ప్రసాద్




**న్యూఢిల్లీ, నినాదం:** పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత మాట్లాడకుండా స్పీకర్ ఓం బిర్లా అనేక సార్లు అడ్డుకున్నారని కాంగ్రెస్ అగ్ర నేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడారు. ఈ చర్చ ప్రజాస్వామ్యం అన్నారు. పదే పదే స్పీకర్ ఓం బిర్లా

2

## పశ్చిమాసియా యుద్ధంపై రాజకీయాలా



- కాంగ్రెస్, కమ్యూనిస్టుల తీరుపై మండిపడ్డ ప్రధాని
- గల్ఫ్‌లో చిక్కున్న వారిని ఇండియాకు తీసుకుని వస్తున్నాం
- అక్కడి ప్రభుత్వాలు భారత్‌కు అండగా నిలిచాయి
- రాహుల్‌కు అభివృద్ధి గురించి తెలియదు
- విమర్శించడమే రాహుల్‌కు తెలిసిన పని
- కేరళం పర్యటనలో మోడీ గాటు విమర్శలు



## అమెరికాలో రిలయన్స్ ఆయిల్ రిఫైనరీ

- 300 బిలియన్ డాలర్లతో భారీ ప్రాజెక్ట్
- రిలయన్స్‌తో అమెరికా ప్రభుత్వం ఒప్పందం
- సోషల్ మీడియా ట్రూత్‌లో వెల్లడించిన ట్రంప్

6

# రూ.19 కోట్లేంది సీఎం సార్..

# ఈ కొండ కింద 1000 కోట్లు షూర్..!

## జగిత్యాలలో భారీగా ప్యాడీ మింగిన అన'కొండ'

- సీఎంఆర్ ల కింద రేషన్ బియ్యం అప్పగింత
- 8 ఏళ్లుగా ఇదేతంతు సాగిస్తున్న ఖిలాడీ.!
- అన్నీతెలిసి సుద్దపూసగా చూపిస్తున్న అధికారులు..!
- ప్రభుత్వం దృష్టిసారించాలంటూ డిమాండ్

స్టేట్ బ్యూరో, మార్చి11(నినాదం):

*చిల్లర కొట్టు స్థాయి నుండి కేవలం 8 ఏళ్ల కాలంలో కోట్లు గడించాడని,అదీ రేషన్ బియ్యం స్మగ్లింగ్ తోనే అని సంబంధిత స్థానిక అధికారులందరికీ తెలుసని స్థానికులు చెబుతారు. అక్కడి జనమే కాదు ప్రతీ చెట్టూ ,పుట్టా, గాలీ, నీరు నుండి సైతం ఇదే నిజమనే బలమైన సమాధానమొస్తుంది.ఇదే నేరంపై అధికారులు మొదట్లో ఓసారి పీడీ యాక్టు సైతం ప్రయోగించారట. అయినా ఏమాత్రం మారకుండా నిత్యం బియ్యం స్మగ్లింగ్ చేస్తూ మరో వీరప్పన్ ను తలపిస్తున్నాడు.*

*ఇదంతా బాహాటపు తంతే అయినా ప్రస్తుత అక్కడి అధికారులకు మాత్రం ఏమాత్రం కనిపించటంలేదు.అసలు అక్కడ అలాంటి వ్యక్తే లేటన్నట్లుగా వాళ్లు వ్యవహరిస్తున్నారు. అసాంఘిక శక్తికి ఆచూకీ,అక్రమానికి అసలు రూపం, సుమారు వెయ్యికోట్లకు పైగా విలువచేసే ప్యాడీని లీగల్ గా దారిమళ్లించిన జగిత్యాల బియ్యం స్మగ్లర్ పై*

**నినాదం ఇన్ఫర్మేటిక్ కథనం..**




### కనిపించని సీఎంఆర్ ల చీటర్..

రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లై శాఖలో వేల కోట్ల విలువగల సీఎంఆర్ బాకీలు పేరుకు

### రూ 19.89 కోట్ల బాకీ.. జైలుకు భార్యాభర్తలు

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి లోని సాయి మహాలక్ష్మి రైస్ మిల్లు బాధ్యులు ప్రభుత్వానికి రూ 19. 89 కోట్ల విలువైన బియ్యం ఇవ్వాల్సి ఉంది. దీనిపై బ్యాంకు గ్యారంటీ సైతం ఇవ్వలేకపోవడంతో జిల్లా సివిల్ సప్లై శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి గతవారం పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఈ మేరకు కేసు నమోదు చేసి మిల్లు భాగస్వాములైన భార్యాభర్తల్ని శనివారం రిమాండ్ కు తరలించామని సుల్తానాబాద్ ఇన్స్ పెక్టర్ సుబ్బారెడ్డి ఎస్సై చంద్రకుమార్ లు తెలిపారు.

పోయాయి.ఈ విషయమై సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. ఈ మేరకు అధికారులంతా రికవరీ పనిలో పడ్డారు. వీలైన మేర వసూలు చేస్తున్నారు. రాని కాడ బాధ్యులను జైలుకు పంపుతున్నారు.ఈ క్రమంలో జగిత్యాలలో సుద్దపూసలా చలామనీ అవుతున్న ఓ కీలక సీఎంఆర్ దొంగను అధికారులు గుర్తించటంలేదు. ప్రతీ సీజన్ లో కోట్లాది విలువచేసే ప్యాడీ కేటాయించుకోవటం,అది బయటి మార్కెట్ కు అమ్ముకుని కోట్లు సంపాదించటం, రూపాయు,అర్ధకు కొన్న పీడీఎస్ రైస్ నే తిరిగి సీఎంఆర్ లుగా సర్కారుకు చెల్లించటం ఇతనికి పరిపాటిగా మారింది.

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లో ఇదే రకానికి చెందిన ఓ వ్యక్తిని తన భార్యను పోలీసులు మూడు రోజుల క్రితం అరెస్టు చేసారు. రూ 19.89 కోట్ల బియ్యం తిరిగి ఇవ్వలేదని వారిని జైలుకు పంపారు.
కాగా అక్కడ కేవలం 19 కోట్ల బాకీదారున్నే జైలుకు పంపితే, సరిహద్దుల్లో అడ్డాలు ఏర్పరుచుకుని వందల కోట్ల విలువైన ధాన్యాన్ని చెరబడుతున్న ఈ జగిత్యాల స్మగ్లర్ ను ఎందుకు వదులుతున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గా సుల్తానాబాదు కాదు సీయం గారూ ఇక్కడి పీడిఎస్ 'కొండ'ను కదిపితే రూ 1000 కోట్లకు పైగా బయటపడే ఛాన్సుందని జగిత్యాల జనం పిలుస్తున్నారు.



## వ్యవసాయ రంగానికి కొత్త డిస్కమ్ ఏర్పాటు

- తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్
- చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ముషారఫ్ అలీ ఫరూఖీ

హైదరాబాద్, నినాదం: తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు రాష్ట్రంలో మూడో డిస్కమ్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.



## తిరుమలపై అనకొండలను పంపిస్తున్న జగన్

- ఆదిశేషుడి ముందు అనకొండలు ఏమీ చేయలేవు
- ఆనాడే పరకామణి చోరీ కేసును ఎందుకు తొక్కి పెట్టారు
- కమీషన్లు తీసుకోలేదని కాణిపాకంలో ప్రమాణం చేస్తారా
- మాజీ టిటిడి ఛైర్మన్ భూమనకు భానుప్రకాశ్ సవాల్

**తిరుపతి, నినాదం:**తాడేపల్లి ఆదేవాలతో తిరుమలపై అసత్య ప్రచారాలకు పాల్పడతున్నారని, తిరుమలను లక్ష్యంగా చేసుకుని వైకాపా నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని తితిదే పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి విమర్శించారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడారు.

## ఆ ఇద్దరూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలే



2

- కడియం, దానంలకు క్లీన్‌చిట్
- వారు పార్టీ మారినట్లు ఆధారాల్లేవు
- తుది తీర్పు వెలువరించిన స్పీకర్ ప్రసాదరావు
- తీర్పును స్వాగతించిన దానం, కడియం
- నేడు సుప్రీంలో కేసు తుది విచారణ

## వెలుగుమట్లలో మోడల్ కాలనీ నిర్మిస్తాం

- డిసెంబర్ 9లో కాలనీ నిర్మాణం పూర్తి
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం
- రాష్ట్రంలో ప్రతి పేదవానికి ఇల్లు మా ప్రభుత్వ లక్ష్యం
- నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణానికి 22,500 కోట్లు
- వెలుగుమట్ల బాధితులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన భట్టి

2


## అమెరికా ఆర్థిక సంస్థలపై దాడుల చేస్తాం

- అమెరికా యుద్ధంపై ఇరాన్ హెచ్చరిక
- హర్మూజ్ జలసంధి వద్ద తీవ్ర ఉద్రిక్తతలు
- ఇరాన్‌కు చెందిన 16 మైన్‌లేయర్స్, పలు నౌకలు ధ్వంసం

2

**టెహ్రాన్, నినాదం:** ఇరాన్` ఇజ్రాయెల్, అమెరికా మధ్య యుద్ధం ప్రారంభమై 12వ రోజుకు చేరుకుంది. ఇదే సమయంలో యుద్ధాన్ని మరింత తీవ్రం చేసేందుకు సిద్ధమని ఇరాన్ ప్రకటించింది. ఇకపై అమెరికా, ఇజ్రాయెల్‌కు చెందిన ఆర్థిక సంస్థలు, బ్యాంకులపై దాడులు చేస్తామని ఇరాన్ హెచ్చరించింది. ఈ మేరకు ఇరాన్ మిలిటరీ సెంట్రల్ ఆపరేషనల్ కమాండ్ ఖాటమ్ అల్ అన్బియా ఒక ప్రకటనలో తెలిపారు.






## సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

- క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే సమస్యల ఆకళింపు
- 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు
- ఉగాదికి 2.50 లక్షల లబ్ధిదారులకు సామూహిక గృహప్రవేశాలు
- రానున్న కాలంలో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గించేలా చర్యలు
- సౌర వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలి
- కలెక్టర్లకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం

## ఆంధ్రాను అప్పులకుప్ప చేసారు

- ఆదాయం తగ్గింది...అప్పులు పెరిగాయి
- పెట్టుబడుల పేరుతో మభ్య పెడుతున్నారు
- అప్పులు రూ.81,071 కోట్లని తేల్చిచెప్పిన కాగ్
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు పాలనపై జగన్ విమర్శలు

2 ఏపీరాలు

**అమరావతి,మార్చి11(నినాదం):** చంద్రబాబు హయాంలో రాష్ట్రానికి రాబడులు తగ్గాయని వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్.జగన్ అన్నారు. బుధవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్ జగన్ మాట్లాడుతూ రాష్ట్ర ఆదాయం తగ్గింది.. అప్పులు పెరిగాయన్నారు. తాను చెప్పిన విషయాలనే కాగ్ రిపోర్టు చెప్పింది అని అన్నారు. 2023`2024లో ప్రభుత్వం



# 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి


## సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలి

ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలి

ప్రజా ప్రతినిధులు పారదర్శకంగా బాధ్యతతో పని చేయాలి

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పై స్థానిక సంస్థ ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లక్ష్మణ్ కుమార్








**పెద్దపల్లి రూరల్ మార్చి11(నినాదం)**

99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని మనమంతా విజయవంతం చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుధవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,రంఘపూర్ లోని రాధాకృష్ణ ఏసీ కన్వెన్షన్ హాల్ లో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పై స్థానిక సంస్థ ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,99 రోజుల కార్యక్రమం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు కొనసాగుతుందని,సర్పంచ్ నుంచి మంత్రి వరకు ప్రతి ఒక్కరూ స్థానికంగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.మార్చి 6 నుంచి మార్చి15 వరకు పెండింగ్ ఫైల్స్ పరిష్కారం,పరిశుభ్రత గురించి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రాజకీయ జీవితాన్ని తాను స్థానిక సంస్థ నాయకునిగా ప్రారంభించడం జరిగిందన్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మన పనితీరు ఉండాలని తెలిపారు. ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకుంటూ క్షేత్రస్థాయి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవాలని మంత్రి సూచించారు. రాబోయే వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడ త్రాగు నీటి ఎద్దడి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.99 రోజుల కార్యాచరణలో వివిధ శాఖల ద్వారా చేపట్టే కార్యక్రమాలలో భాగంగా సంబంధిత సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి ప్రజా ప్రతినిధులకు సూచించారు. గత పాలకులు వైఫల్యం చెందిన కారణంగా అనేక ఆశలతో ప్రజలు మనకు అవకాశం ఇచ్చారని,గత రెండు సంవత్సరాల వ్యవధిలో రైతు రుణమాఫీ,రైతు భరోసా,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఇందిరమ్మ ఇండ్లు,200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, నూతన రేషన్ కార్డులు జారీ,సన్న బియ్యం సరఫరా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేశామన్నారు. రాబోయే బడ్జెట్లో పంచాయతీ, మున్సిపాలిటీలకు,ఎస్సీ,ఎస్టీ,బీసీ, సంక్షేమ రంగానికి ప్రత్యేకంగా నిధులు కేటాయింపు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తుందని అన్నారు.ప్రజా సమస్యలను కలెక్టర్ దృష్టికి ఎప్పుడు తీసుకుని వెళ్లిన వెంటనే స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తున్నారని మంత్రి అభినందించారు. ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా బాధ్యతతో తమ విధులు నిర్వహించాలన్నారు. 2027 లో రానున్న గోదావరి పుష్కరాలకు కూడా పెద్ద ఎత్తున ఏర్పాట్లు, దేవాలయాల అభివృద్ధికి నిధులు కూడా ప్రభుత్వం కేటాయిస్తుందని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,సర్పంచ్, మున్సిపల్ ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు,99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గురించి అవసరమైన అవగాహన అందించేందుకు ఏర్పాటుచేసిన ఈ శిక్షణ కార్యక్రమం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పథకాల అమలు తీరు, లబ్దిదారుల ఎంపిక,ప్రభుత్వ పని తీరు లో వచ్చిన మార్పుల గురించి తెలుసుకోవాలని అన్నారు.ప్రతి శాఖ సంబంధించి పని తీరు ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమంలో తెలుస్తుందని, ప్రజా ప్రతినిధులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు.రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిన గత 2 సంవత్సరాల కాలంలో గత పాలకులు ఖజానా ఖాళీ చేసినప్పటికీ ప్రభుత్వ సిబ్బందిని ఎక్కడ ఇబ్బంది పెట్టకుండా ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు అమలు చేస్తూ అద్భుతమైన పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.రైతులు పండించిన పంటను కొనుగోలు చేసేందుకు గత పాలకులు అనేక వంకలు పెట్టి కోతలు విధించే వారని ఎమ్మెల్యే విమర్శించారు.రైతు పక్షపాతిగా ప్రస్తుత ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడంతో పాటు రైతు భీమా, రైతు భరోసా,సన్న వడ్లకు బోనస్ వంటి పథకాలు అమలు చేస్తూ ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చూస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,నూతన రేషన్ కార్డులు,రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా వంటి పథకాల వల్ల పేదలు నెలకు వేల రూపాయలు ఆధా చేస్తున్నారని తెలిపారు.ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ప్రజా ప్రతినిధులు చోరువ చూపాలన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో పాలన కొనసాగుతోందని, ఎక్కడా కక్షా పూరితంగా వ్యవహరించడం లేదని,అందరిని కలుపుకొని ముందుకు పోవాలని అన్నారు.అభివృద్ధి పనులు చేపట్టే సమయంలో ప్రజలకు అధికంగా పనికి వచ్చే పనులు ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని,రోడ్లు,డ్రైనేజీ నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులతో పాటు పారిశుధ్య నిర్వహణ,చెట్ల పెంపకం పై కూడా స్థానిక ప్రజాప్రతినిధులు శ్రద్ధ పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ మహంకాళి స్వామి,పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ,మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ లు, సర్పంచులు,సంబంధిత జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్ జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **10 మార్చి, 2026న లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **(1) శ్రీనివాస్ సరికొండ, తండ్రి రాఘవులు సరికొండ,** వయస్సు: 44 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: **చిరునామా-1:** పి నెం. 40, శ్రీ సాయి కుటీర్ కాలనీ, లక్ష్మారెడ్డి పాలెం, పెద్దఅంబర్‌పేట, మందపుల్లా రెడ్డి గార్డెన్ వెనుకవైపు, రంగారెడ్డి-501505, **చిరునామా-2:** నెం. 3-6-388/3 (లేదా) 3-6-383/3, ప్లాట్ నెం. 19, కృష్ణా నగర్ కాలనీ, రోడ్ నెం 3, విటిసి: చింతలకుంట, పిఓ: ఎల్‌బి నగర్, సరూర్‌నగర్, కెవి రంగారెడ్డి (జిల్లా)-500074, బి/ఓ: "శ్రీ సాయి బాలాజీ ఎంటర్‌ప్రైజెస్"యొక్క యజమాని, నెం. ప్లాట్ నెం. 8, పెద్దఅంబర్‌పేట, బాగ్ హయత్‌నగర్, రంగారెడ్డి, 9100496521. **(2) విజయ లక్ష్మి సరికొండ @ అలియాస్ సరికొండ విజయ, భర్త శ్రీనివాస్ సరికొండ,** వయస్సు: 40 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: **చిరునామా-1:** ఇంటి నెం. 3-6-388/3, ప్లాట్ నెం. 19, కృష్ణా నగర్ కాలనీ, రోడ్ నెం. 3, విటిసి: చింతలకుంట, పిఓ: ఎల్‌బి నగర్, సరూర్‌నగర్, కెవి రంగారెడ్డి (జిల్లా)-500074. **చిరునామా-2:** ఇంటి నెం. 1-46, సంగం, సంగం గ్రామము, వలిగొండ (మం॥), నల్గొండ-508112, బి/ఓ: "ఫర్నిచర్ షాపు" (సేల్స్) యొక్క యజమాని, బిజినెస్, 9121903525. **(3) రాము పిన్నపురాల, తండ్రి యాదగిరి,** వయస్సు: 46 సంవత్సరాలు, వృత్తి: స్వయం నివాసం: **చిరునామా-1:** పి నెం. 313, రాజేంద్ర నగర్, తంగడ్‌పల్లి రోడ్, చౌటుప్పల్, నల్గొండ-508252, **చిరునామా-2:** నెం 20, అతిథి లేఅవుట్ క్లబ్ రోడ్, సొన్నతమ్మనహల్లి, ఆనందపుర సర్కిల్ దగ్గర, టిసి పాల్య మెయిన్ రోడ్డు, బెంగళూరు, నార్త్ బెండలూరు, కర్ణాటక-560036, బి/ఓ: "రాము ఎంటర్‌ప్రైజెస్" యొక్క యజమాని, ఫర్నీచర్ సేల్స్ బిజినెస్, 8310854553 .....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధవారసులు | **రూ. 28,93,682/-** (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల తొంభై మూడు వేల ఆరు వందల ఎనభై రెండు మాత్రమే) |

**BHONGTF2112290006 - స్థిరాస్తి యొక్క వివరణ:** ఆస్తి యజమాని పేరు **సరికొండ విజయ లక్ష్మి,** తనఖా పెట్టబడిన దస్తావేజు తేది **30.12.2021,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **9919/2021, చౌటుప్పల్** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మం॥, చౌటుప్పల్ మున్సిపాలిటీ క్రింద, చౌటుప్పల్ గ్రా॥ వద్ద నివాస జోన్, హనుమాన్ నగర్, బ్లాక్ నెం. 5, సర్వే నెం. 354లో మొత్తం ఏరియా 40 చ॥గ॥లు లేదా 33.44 చ॥మీ॥లు (బిల్టప్ మరియు ఖాళీ స్థలంతో కలుపుకొని), గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్‌సిసి రూఫ్‌తో కవర్‌చేయబడిన 360 చ॥అ॥లు, మొదటి అంతస్తులోని ఆర్‌సిసి రూఫ్‌తో కవర్‌చేయబడిన 360 చ॥అ॥లు, రెండవ అంతస్తులోని ఆర్‌సిసి రూఫ్‌తో కవర్‌చేయబడిన 360 చ॥అ॥లు, మూడవ అంతస్తులోని ఆర్‌సిసి రూఫ్‌తో కవర్‌చేయబడిన 200 చ॥అ॥ల ఇటుక గోడలతో ప్లాట్ నెం. 3 పై నిర్మించబడిన ఇంటి నెం. 5-431/2 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** 6" వెడల్పు లేన్ మరియు తరువాత హనుమాన్ దేవాలయం, **పడమర వైపు:** కాసోజు నిర్మల ఇల్లు, **ఉత్తరం వైపు:** 16' వెడల్పు రోడ్డు, **దక్షిణం వైపు:** 50' వెడల్పు రోడ్డు దక్షిణం.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్‌ఎఫ్‌ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్‌ఎఫ్‌ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: యాదాద్రి-భువనగిరి
తేది: 10.03.2026
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మహేశ్ ప్రసాద్ తివారీ

## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేసిన మంత్రి వివేక్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**చెన్నూర్ మార్చి 11(నినాదం)**

మంచిర్యాల జిల్లా చెన్నూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మహేశ్ ప్రసాద్ తివారీ ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమానికి కార్మిక మరియు మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి హాజరయ్యారు.. మార్కెట్ కమిటీ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మహేశ్ ప్రసాద్ తివారీతో పాటు కమిటీ సభ్యులు కూడా పదవీ ప్రమాణం చేశారు. కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి కొత్తగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ మరియు సభ్యులకు అభినందనలు తెలిపారు రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేలా మార్కెట్ కమిటీ పని చేయాలని సూచించారు అనంతరం మంత్రి వివేక్ రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేశారు ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు కొత్త చైర్మన్ తివారి ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.



# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మంత్రులను నిలదీత

## జర్నలిస్టుల ఇండ్ల సమస్యను వెంటనే పరిష్కరించండి

**ఖమ్మం ప్రతినిధి మార్చి 11 (నినాదం )**

దశాబ్ద తరబడి అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను సత్వరమే పరిష్కరించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆది నారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లతో కూడిన జర్నలిస్టుల బృందం నిలదీశారు.ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో బుధవారం జరిగిన అధికారిక కార్యక్రమంలో ముగ్గురు మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యు జె టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు జర్నలిస్టుల సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారు. దశాబ్దాలు తరబడి జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని, అనేక దఫాలుగా వినతిపత్రాలు విజ్ఞప్తులు, చేస్తున్న తీవ్ర కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వైఖరి సరైంది కాదని, ఇప్పటికైనా జర్నలిస్టులకు తక్షణమే ఇళ్లస్థలాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రులు స్పందిస్తూ జర్నలిస్టుల సమస్యలపై సత్వరమే సమాలోచనచేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇళ్ల స్థలాలు అంశంలో కూర్చొని చర్చించి సమస్యను పరిష్కరించుకుందామని మంత్రులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియు డబ్ల్యు జే టి.జె.ఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు ఎలక్ట్రాన్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్ , జిల్లా ఉపాధ్యక్షులు మందులు ఉపేందర్,ఎలక్ట్రాన్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, సాయి , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు,కోశాధికారి బిక్కి గోపి ఉపాధ్యక్షులు పానకాలరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకట్ రెడ్డి,వీడియో గ్రాఫర్స్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, సుధాకర్, ఐజేయు నాయకులు గుండ్ల రాంబాబు, టీజేఎఫ్ నాయకులు మోహన్, తోట గణేష్, పాల్గొన్నారు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్ జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **10 మార్చి, 2026న లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.
| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **(1) బాబూరావు బొడ్డు, తండ్రి రాములు బొడ్డు,** వయస్సు: 57 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 1-11/1, సంజీవ నగర్, చిట్యాల (గ్రా॥), పాత ఎస్‌బిఐ దగ్గర, నల్గొండ జిల్లా-508114, బి/ఓ. "మెస్సర్స్ శ్రీ సాయి వెంకటేశ్వర టైర్ రీట్రేడింగ్ వర్క్స్ & ఎస్‌బి ఉరెడ్ల ప్రక్కన, మెయిన్ రోడ్, బస్ స్టాప్ దగ్గర, చిట్యాల, నల్గొండ, 9618109281. **(2) లక్ష్మి బొడ్డు @అలియాస్ బొడ్డు లక్ష్మి, భర్త బాబూరావు బొడ్డు,** వయస్సు: 38 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం. 1-11/1, సంజీవ నగర్, చిట్యాల మం॥, పాత ఎస్‌బిఐ దగ్గర, నల్గొండ జిల్లా-508114, 9247148869. **(3) ప్రకాష్ నాగిళ్ల, తండ్రి జనార్ధన్ నాగిళ్ల,** వయస్సు: 34 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 1-288, సంజీవ నగర్, చిట్యాల (మం॥), నల్గొండ జిల్లా-508114, బి/ఓ. "ఇసుక వ్యాపారం", 9848751837 .....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధవారసులు | **రూ. 30,49,734/-** (రూపాయలు ముప్పై లక్షల నలభై తొమ్మిది వేల ఏడు వందల ముప్పై నాలుగు మాత్రమే) |

**LBNGRTF1712300008 - స్థిరాస్తి యొక్క వివరణ:** ఆస్తి యజమాని పేరు **బొడ్డు లక్ష్మి,** తనఖా పెట్టబడిన దస్తావేజు తేది **02.01.2018,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **7/2018, నల్గొండ** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. నల్గొండ జిల్లా, చిట్యాల గ్రా॥ మరియు మం॥, సంతోష్‌నగర్ వద్ద 485 చ॥గ॥లు లేదా 405.52 చ॥మీ॥ల విస్తీర్ణము, నివాస జోన్‌లోపల, బ్లాక్ నెం. 9, సర్వే నెంలు. 216/^H, 217/^H మరియు 218/^M లలోని ఖాళీ ప్లాటు యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** ఆర్. లింగయ్య యొక్క భూమి, **పడమర వైపు:** 24' అడుగుల ఇంటర్నల్ దారి, **ఉత్తరం వైపు:** ఆర్. లింగయ్య యొక్క భూమి, **దక్షిణం వైపు:** ఆర్. లింగయ్య యొక్క భూమి.
ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్‌ఎఫ్‌ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్‌ఎఫ్‌ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.
ప్రదేశం: నల్గొండ
తేది: 10.03.2026
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# కేంద్ర ప్రభుత్వం నిధులతో గ్రామాల అభివృద్ధి

## నిర్మల్ రూరల్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి










**నిర్మల్ ప్రతినిధి, మార్చి 11.(నినాదం):**

నిర్మల్ రూరల్ మండలంలోని తల్వేద, లంగ్డాపూర్, వెంగ్వాపేట్ గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తల్వేద గ్రామంలో రూ.10 లక్షలతో ఎస్ హెచ్ జి (వి.ఓ) భవన నిర్మాణానికి, రూ. 10 లక్షలతో వర్కింగ్ షెడ్ నిర్మాణానికి, రూ.12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణానికి, రూ. 10 లక్షలతో ఎంపిపిఎస్ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. లంగ్డాపూర్ గ్రామంలో రూ.10 లక్షలతో ఎస్ హెచ్ జి (వి.ఓ) భవన నిర్మాణానికి, రూ. 10 లక్షలతో వర్కింగ్ షెడ్ నిర్మాణానికి, రూ.24 లక్షలతో (రెండు) అంగన్వాడీ భవనాల నిర్మాణాలకు, రూ. 10 లక్షలతో ఎంపిపిఎస్ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వెంగ్వాపేట్ గ్రామంలో రూ.20 లక్షలతో (రెండు) ఎస్ హెచ్ జి (వి.ఓ) భవనాల నిర్మాణానికి, రూ. 20 లక్షలతో (రెండు) వర్కింగ్ షెడ్ ల నిర్మాణానికి, రూ.12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణానికి, రూ. 45 లక్షలతో జెడ్పిఎచ్ఎస్ స్కూల్ కాంపౌండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం వెంగ్వాపేట్ గ్రామంలో ప్రాథమిక పశువైద్య కేంద్రంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కేంద్ర నిధులతోనే జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా ఎన్నో గ్రామాల్లో మహిళా సంఘాలకు చెందిన వారు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి వి.ఓ భవనాలు షెడ్ లు కేంద్ర ప్రభుత్వ నిధుల ధ్వార మంజూరు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు, జిల్లా, పట్టణ, మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు, జిల్లా & మండల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా ప్రతినిధుల శిక్షణార్థం ఏర్పాట్లు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి, మార్చి 11.(నినాదం):**

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై నేటి, ప్రజా ప్రతినిధులకు ఏర్పాటు చేయనున్న అవగాహన కార్యక్రమానికి సంబంధించి తగిన ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ప్రత్యేక ప్రణాళిక పై పట్టణంలోని తిరుమల గార్డెన్స్ లో నేడు సర్పంచ్ లకు, మున్సిపల్ కౌన్సిలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలవారీగా కౌన్సిలర్లకు, మండలాల వారీగా సర్పంచ్ లకు సీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమాన్ని నిర్ణిత సమయానికి ప్రారంభించి, సాఫీగా కొనసాగించాలన్నారు. సరైన లైటింగ్, సౌండ్ సిస్టం, ఎల్ఈడి తెరలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశానికి హాజరైన వారికి ఎప్పటికప్పుడు త్రాగునీరు అందిస్తూ ఉండాలని పేర్కొన్నారు. మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండాలన్నారు. వాహనాలకు తగిన పార్కింగ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. భోజనశాలను పరిశీలించారు. సమావేశానికి హాజరయ్యే వారికి, మంచి ఆహారం ఏర్పాటు చేయాలని తెలిపారు. ఏర్పాట్ల పరిశీలనలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, డిపిఓ శ్రీనివాస్, హార్టికల్చర్ అధికారి రమణ, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ సెంటర్ల అభివృద్ధికై కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది

## అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులతో అక్షరాభ్యాసం యూనిఫాం అందజేత.. ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్

**డోర్నకల్ /మరిపెడ మార్చి 11(నినాదం)**

మరిపెడ అంగన్వాడీ కేంద్రంలో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించి, యూనిఫామ్ లు అందజేశారు.అనంతరం చిన్నారులతో కొద్దిసేపు సరదాగా ముచ్చటించారు. చిన్నారులకు అంగన్వాడి కేంద్రమే విద్యకు మొదటి దశ కావున చిన్నారులకు అర్థమయ్యే విధంగా విద్యాభ్యాసాన్ని అంగన్వాడి కేంద్రం నుండే అందించాలని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్ల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని,ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి,వైస్ చైర్ పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి,సీడీపీఓ ఎల్లమ్మ,వార్డ్ కౌన్సిలర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 25న 1116 ( సహస్ర ) దంపతి పూజ, శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

## శ్రీ లలిత కోటి లింగేశ్వర ఆలయ పంచదశ వార్షికోత్సవం

## శ్రీ లలితా కోటిలింగేశ్వర ఆలయ వ్యవస్థాపకులు శివ శ్రీ ఎస్కే పాటిల్

**సంగారెడ్డి బ్యూరో, మార్చి 11 (నినాదం):**

ఈనెల 25న 1116 ( సహస్ర ) దంపతి పూజ మరియు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం శ్రీ లలిత కోటి లింగేశ్వర ఆలయంలో నిర్వహించడం జరుగుతుందని ఈ ఉత్సవానికి మన రాష్ట్రం నుండే కాకుండా నుండి ఇతర రాష్ట్రాల భక్తులు తరలివస్తున్నారని శ్రీ లలితా కోటిలింగేశ్వర ఆలయ వ్యవస్థాపకులు శివ శ్రీ ఎస్కే పాటిల్ అన్నారు. బుధవారం సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో గల జనప్రియ హోటల్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్కే పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సంగారెడ్డి జిల్లా రాయికోడు మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామ శివారులో గల శ్రీ లలితా కోటి పార్వతీ శివలింగ దేవస్థానం 15వ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ధర్మరక్షణ పరిరక్షణ కొరకు ఈనెల 23 నుండి 25 వరకు అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈనెల 25 నిర్వహించే దంపతి పూజా విశేష మరియు ప్రాముఖ్యత గురించి ఆయన వివరించారు . 1116 దంపతులు కలిసి సంకల్పంతో పూజ చేయడం సామూహిక శక్తిని పెంపొందిస్తుందన్నారు. ఇది ఒక సాధారణ పూజ కాదు మహా యజ్ఞం, ఆధ్యాత్మిక మహోత్సవం అని ఆయన అభివర్ణించారు. ఈ పూజలో పాల్గొనడం ద్వారా కుటుంబాలకు, సమాజానికి, ధర్మానికి, దేశానికి శాంతి శ్రేయస్సు లభిస్తుందన్నారు. ముఖ్యంగా ఈ పూజలో పార్టీవ లింగం పూజ చేయడం గొప్ప విశేషం అన్నారు. కావున సంగారెడ్డి జిల్లా కేంద్రం నుండి వీలాదిగా భక్తుల తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం మాజీ అధ్యక్షులు ప్రసాది మధుశేఖర్, మడుపతి అడువయ్య స్వామి, జిల్లా సమాజం నాయకులు కొంక రాజేశ్వర్, ఏం అశోక్ బాబు, భరతప్ప, అశోక్ రాజ్, జిల్లా మహిళా నాయకురాలు అనిత, మంజుల కౌలాస్, వీరమణి, కరుణ. తదితరులు పాల్గొన్నారు.

### జల్‌జీవన్‌తో శాశ్వత నీటి సమస్య
# పరిష్కారం అయ్యేనా?

ఏటా వరదలు, నీటి కరువు సాధారణం అయ్యింది. వర్షాకాలంలో వరదలు ముంచెత్తితే..ఎండాకాలంలో మంచినీటి కటకటలు తప్పడం లేదు. ఈ సమస్య పరిష్కరానికి ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకోవడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సమస్యపై స్పష్టమైన అవగాహన కలగడం లేదు. మనకు ఎన్నో జీవనదులు, సహజసిద్ధ వనరులు ఉన్నా, వాటిని వినియోగించడం ఎలా అన్న ఆలోచన చేయడం లేదు. ఎండాకాలం రాగానే తాత్కాలిక పథకాలతో మంచినీటి సమస్యను గట్టెక్కిస్తున్నారు. ఇకపోతే కేంద్రం జల్‌జీవన్ మిషన్ కింద లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నా..శాశ్వత పరిష్కారం చూపడం లేదు.గ్రావిణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా రక్షిత మంచినీరు అందించే జల్ జీవన్ మిషన్ పథకం అమలు కాలపరిమితిని కేంద్ర ప్రభుత్వం 2028 డిసెంబరు వరకు పొడిగించింది. 2019`2024 వరకే పరిమితమైన ఈ పథకం చాలా రాష్ట్రాల్లో పూర్తిస్థాయిలో అమలుకాని విషయాన్ని ప్రభుత్వం పరిగణనలో తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం దీనిపై నిర్ణయం తీసుకుంది. ఈ పథకం మొత్తం కేటాయింపులను రూ.8.69 లక్షల కోట్లకు పెంచింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన రూ.2.08 లక్షల కోట్ల నుంచి రూ.3.59 లక్షల కోట్లకు పెంచాలని నిర్ణయించింది. దీనివల్ల రాష్ట్రాలకు రూ.1.51 లక్షల కోట్ల అదనపు ప్రయోజనం కలగనుంది. పథకం అమలును పర్యవేక్షించేందుకు జాతీయస్థాయిలో సుజలం భారత్ పేరుతో ఒక డిజిటల్ ఫ్రేమ్‌వర్క్‌ను అమల్లోకి తేనుంది. దీనికింద ప్రతి పల్లెను ఒక సుజల గ్రామంగా గుర్తించి ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయిస్తారు. ఈ పథకం కింద చేపట్టిన పనులు పూర్తయినట్లు గ్రామపంచాయతీలు ధ్రువీకరించి, ప్రతి ఇంటికీ కొళాయి నీరు అందించేందుకు సిద్ధమైనట్లు ప్రకటించాల్సి ఉంటుంది. ఆ తర్వాతే పథకం నిర్వహణకు అవసరమైన యంత్రాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటుచేస్తాయి. పథకాన్ని ప్రజలు సొంతం చేసుకొని సామాజికంగా, ఉమ్మడిగా నిర్వహించేలా ప్రోత్సహించేందుకు ఏటా 'జల్ ఉత్సవ' కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. అన్ని గ్రామాలనూ 'హర్‌ఘర్ జల' గ్రామాలుగా తయారు చేస్తామని ప్రకటించారు. అయితే ఈ పథకానికి అవసరమైన నీటి వనరులను సమకూర్చడంలో మాత్రం రాష్ట్రాలు దృష్టి సారించడం లేదు. జల్‌జీవన్ పథకం అమల్లో ఉన్నా గ్రామాల్లో మంచినీటి సమస్యలు తీరడం లేదు. కారణం నీటి వనరులను వినియోగించక పోవడమే. వేసవి వస్తున్నదంటే మంచినీటికి కటకటలాడాల్సిన పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలని ప్రజలు ఆందోళన చెందడం సర్వసాధారణ మైపోతున్నది. పాలకుల అసమర్థత, కొందరు అధికారుల అవినీతి, అవగాహనారాహిత్యంతో పాటు ప్రకృతి సహాయనిరాకరణ కూడా తోడుకావడంతో అందుబాటులో ఉన్న కలుషిత నీటిని తాగి రోగాల బారిన పడుతున్నారు. ప్రజల్లో అవ గాహనలోపం కారణంగా భూగర్భ జలాల సమస్య రాను రాను తీవ్ర రూపం దాల్చుతున్నది. మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు ఇప్పటి నుంచే పటిష్టమైన ప్రణాళికతో యుద్ధప్రాతిపదికపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. వేసవి వచ్చిందంటే తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో నగరాలు, పట్టణాల్లో మంచినీటి వ్యాపారం అదుపు లేకుండాపోతున్నది. ఇప్పుడు ఈ వ్యాపారం నగరాలకేకాక, మండల కేంద్రాలకు, గ్రామాలకు శివారు పల్లెలకు కూడా విస్తరించింది. ఎలాంటి అనుమతులు లేకుండానే ఇష్టానుసారంగా మంచినీటి పేరుతో కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతున్నాఅడిగేవారు, అడ్డగించేవారు లేకుండా పోతున్నారు. కలుషితనీరు అనేక వ్యాధులకు కారణాలవుతున్నాయి. పాలకులు మంచినీటి విషయంలో ప్రత్యేక చర్యలుతీసుకోవాల్సిన అవసరం ఉంది. భూగర్భజలాల మట్టాలు తగ్గిపోవడం మానవాళికి ఏ మాత్రం క్షేమంకాదు. ఇకపోతే లక్షలాది ఎకరాలకు సరి పోయే వేలాది టిఎంసిల నీరు వివిధ నదుల ద్వారా పొంగిపొర్లి యేటా సముద్రంపాలవుతున్నది. ఇప్పటికీ దేశంలోని ప్రజలందరికీ కనీస అవసరమైన గుక్కెడు స్వచ్ఛమైన నీరు అందించ లేని అధ్వాన్న పరిస్థితుల్లో ఉన్నాం.దేశవ్యాప్తంగా ఇప్పటివరకు లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు. పెడుతున్నా రు. కానీ వ్యయం చేస్తున్న నిధుల్లో ఏ మేరకు క్షేత్ర స్థాయి వరకు వెళ్లి ప్రజలకు ఉపయోగపడుతున్నాయనేదే ప్రశ్న. కరవుల్లోనే కాదు వర్షాలు సమృద్ధిగా కురిసిన సంవత్సరాల్లో అనేక ప్రాంతాల్లో మంచినీటి సమస్యతీవ్రంగా ఉంటుంది. ఈసారి వేసవిలో నీటికొరత తీవ్రంగా ఉండే అవకాశాలు న్నట్లు భూగర్భశాస్త్రజ్ఞులు అంచనా వేస్తున్నారు. బోరు బావుల వినియోగం దేశవ్యాప్తంగా విపరీతంగా పెరిగిపో తున్నది. విద్యుత్ డిమాండ్ తోపాటు నీటి వృథా కూడా పెరుగు తున్నదనే చెప్పొచ్చు. తగ్గిపోతున్న భూగర్భజలాల భర్తీకి అవసరం మేరకు ప్రయత్నాలు జరగకపోవడంతో దేశం లోని అనేక రాష్ట్రాల్లో నీటి మట్టాలు పడిపోతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే భూగర్భ జలాలు పూర్తిగా అంతమయ్యే పరిస్థితులు ఏర్పడవచ్చునని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నానాటికీ బోరుబావుల వి□ద ఆధారపడాల్సిన పరిస్థితి పెరిగిపోతే అనేక అనర్థాలకు దారితీస్తున్నది. భూగర్భ జలాల వినియోగం మూడింతలు పెరగడం వల్ల భూగర్భ జలమట్టాలు పడిపోతున్నాయి. దేశరాజధాని ఢిల్లీతోసహా పంజాబ్, రాజ స్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్లో ఇష్టానుసారంగా లక్షలాది కోట్ల లీటర్ల భూగర్భజలాలు తోడేస్తున్నారు. దేశంలో మూడోవంతు జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో భూగర్భజలాలు తాగు యోగ్యమైనవి కావని గతంలోనే కేంద్రం అంగీకరించింది. రాబోయే వేసవిలో మంచినీటి కొరతను దృష్టిలో పెట్టుకుని ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి ఉంది.

**సంపాదకీయం**

---

### తిరుమలపై అనకొండలను
# పంపిస్తున్న జగన్



**ఆదిశేషుడి ముందు అనకొండలు ఏమీ చేయలేవు**

**ఆనాడే పరకామణి చోరీ కేసును ఎందుకు తొక్కి పెట్టారు**

**కమీషను తీసుకోలేదని కాణి పాకంలో ప్రమాణం చేస్తారా**

**మాజీ టిటిడి ఛైర్మన్ భూమనకు భానుప్రకాశ్ సవాల్**

**తిరుపతి, నినాదం:** తాడేపల్లి ఆదేవాలతో తిరుమలపై అసత్య ప్రచారాలకు పాల్పడతున్నారని,

తిరుమలను లక్ష్యంగా చేసుకుని వైకాపా నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని తితిదే పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి విమర్శించారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాడేపల్లిలో ఉన్న జగన్.. ఏడుకొండలపైకి అనకొండలను పంపిస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్ని అనకొండలు వచ్చినా ఆదిశేషుడి ముందు తోక ఆడించలేరని మండిపడ్డారు. 11 నెలల క్రితం జరిగిన ఘటనను నిన్న జరిగినట్లుగా కరుణాకర్ రెడ్డి నానా రాద్ధాంతం చేస్తున్నారన్నారు. పరకామణిలో చోరీకి యత్నించినప్పుడు పెంచలయ్య అనే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని మేం జైలుకు పంపాం. గతంలో రవికుమార్ దొరికితే మీరేం చేశారు? వాటాలు పంచుకుంది మీరు కాదా? విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ శివ శంకర్ ద్వారా రవికుమార్ విజువల్స్‌ను మాయం చేసింది మీరు కాదా శ్రీవారి హుండీలో కానుకలు పడకుండా వైకాపా కుట్ర చేస్తోంది' అని భానుప్రకాష్‌రెడ్డి అన్నారు. తిరుమల పరకామణి చోరీ కేసుపై ఆనాడే ఎందుకు చర్యలు తీసుకోలేదని నాటి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిపై బీజేపీ అధికార ప్రతినిధి భానుప్రకాశ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీపై జరుగుతున్న ఆరోపణలు, హుండీ కానుకలపై కుట్రలను ఆయన తీవ్రంగా ఖండించారు. పరకామణిలో 2025 జనవరిలో జరిగిన చోరీ చేసిన కాంట్రాక్ట్ ఉద్యోగిని అప్పుడే అరెస్టు చేసి, కేసులు నమోదు చేసి, బంగారం రికవరీ కూడా చేశారని భాను ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ రోజు సాక్షి పత్రికలోనూ ఈ వార్త ప్రచురితమైందని తెలిపారు. అయితే ఇప్పుడు దాన్ని కొత్తగా జరిగినట్టు పెద్ద అక్షరాల్లో వార్తలు రాయడం వెనుక తిరుమల హుండీకి కానుకలు రాకుండా చేసే కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. 2023, జూన్ 13న భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ బోర్డు ఛైర్మన్‌గా ఉన్నప్పుడు శివశంకర్ అనే విజిలెన్స్ అధికారి.. భక్తుల నుంచి దొంగతనం చేసిన దొంగను ఆలయంలో పట్టుకున్నారని తెలిపారు. ఆ దొంగ నుంచి శివశంకర్ డబ్బులు కొట్టేశారని భాను ప్రకాశ్ రెడ్డి ఆరోపించారు. అతన్ని ప్యారెంట్ డిపార్ట్‌మెంట్‌కు పంపి కరుణాకర్ రెడ్డి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రవికుమార్ ఇష్యూలో సాక్ష్యాలను తారుమారు చేయడంలో శివ శంకర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. హుండీలో దొంగతనం చేసిన రవికుమార్‌తో చెట్టుకింద పంచాయితీ చేసి భాగాలు పంచుకున్నారని వ్యాఖ్యలు చేశారు. టీటీడీలో అవినీతి జరగలేదని తడిబట్టలతో తాను కాణిపాకంలో ప్రమాణం చేస్తానని.. కమీషన్లు తీసుకోలేదని ప్రమాణం చేస్తావా? అని భూమన కరుణాకర్‌రెడ్డికి సవాల్ విసిరారు. తన పార్టీకి తాను ఏమిటో తెలుసన్నారు. నెయ్యి కొరత ఉందని తిరుమలను టార్గెట్ చేసి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. వారు ప్రింట్ చేసిన భగవద్గీత ముందు మాటలో 'మాట తప్పని.. మడమ తిప్పని' అని రాసుకున్నారని.. కానీ కంటెంట్ లేని లక్షల పుస్తకాలు గోదాముల్లో పడి ఉన్నాయని సెటైర్ విసిరారు. టీటీడీపై చేసే రాజకీయ ఆరోపణలకు టీటీడీ ఈవో సమాధానం చెప్పాల్సిన పని లేదన్నారు. టీటీడీకి ఉన్న క్రెడిబిలిటీని దెబ్బతీయడానికి తాడేపల్లి ప్యాలెస్ అనకొండలను వదులుతోందని ఆరోపించారు. తిరుమలలో ఆదిశేషుడు ఉన్నారని.. వారి ముందు ఈ అనకొండలు ఏమీ చేయలేవని భాను ప్రకాశ్ రెడ్డి వ్యాఖ్యానించారు. గతేడాది జనవరి 11న పరకామణిలో విధులు నిర్వర్తిస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పెంచలయ్య 100 గ్రాముల బంగారు బిస్కెట్‌ను అపహరించేందుకు యత్నించినప్పుడు తితిదే విజిలెన్స్, సెక్యూరిటీ అప్రమత్తంగా వ్యవహరించి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు చెప్పింది. ఈ ఘటనకు సంబంధించిన ఆధారాలను కూడా కోర్టుకు సమర్పించినట్లు తెలిపింది. ఈ ఘటనను వక్రీకరించి పరకామణిలో భారీ స్థాయిలో బంగారం దొంగతనం జరిగినట్లు, రూ.కోట్ల విలువైన బంగారం మాయమైనట్లు ప్రచారం చేయడం పూర్తిగా నిరాధారమని ప్రకటనలో పేర్కొంది.

---

# అమెరికాలో రిలయన్స్ ఆయిల్ రిఫైనరీ
### సోషల్ మీడియా ట్రూత్‌లో వెల్లడించిన ట్రంప్

వాషింగ్టన్, నినాదం: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 300 బిలియన్ డాలర్ల చమురు శుద్ధి కర్మాగార ప్రాజెక్టును టెక్సాస్‌లో ప్రకటించారు. ఈ ప్రాజెక్టులో భారతదేశ రిలయన్స్ ఇండస్ట్రీస్ భాగస్వామి కఆవడం విశేషం. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఈ ప్రాజెక్టును అమెరికా చరిత్రలో అతిపెద్ద ఒప్పందం గా పేర్కొన్నారు. ఇది అమెరికన్ కార్మికులు, ఇంధన వృద్ధి, దక్షిణ టెక్సాస్ ప్రజలకు భారీ విజయం అని అభివర్ణించారు. ట్రంప్ ప్రకటన ప్రకారం.. ఈ ప్రాజెక్టు దేశీయ ఇంధన ఉత్పత్తిని బలోపేతం చేయడానికి, పారిశ్రామిక పెట్టుబడులను విస్తరించడానికి ఓ ముఖ్యమైన దశగా ఉంటుంది. బ్రౌన్స్‌విల్లే నౌకాశ్రయంలో ఉనికిలో ఉండే అమెరికా ఫస్ట్ రిఫైనింగ్ సంస్థ దీనిని అభివృద్ధి చేస్తుంది. ట్రంప్ ఈ ప్రాజెక్టును ఆర్థిక, వ్యూహాత్మక మైలురాయిగా పేర్కొన్నారు. అయితే, పెట్టుబడి నిర్మాణం, ఖర్చులు లేదా ఆర్థిక వివరాలపై ప్రకటనలో స్పష్టత ఇవ్వలేదు. గత 50 ఏళ్లలో అమెరికా గడ్డపై నిర్మించతలపెట్టిన మొట్టమొదటి రిఫైనరీ ఇదే కావడం విశేషం. ఈ మెగా ప్రాజెక్టులో భారతీయ దిగ్గజ సంస్థ 'రిలయన్స్' కీలక భాగస్వామిగా చేరడం అంతర్జాతీయ వాణిజ్య వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. సుమారు 300 బిలియన్ల డాలర్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా అమెరికా`భారత్ మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్రమైన మరియు అత్యాధునికమైన రిఫైరీగా దీనిని తీర్చిదిద్దనున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ డీల్ కుదుర్చుకున్నందుకు రిలయన్స్ యాజమాన్యానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ భాగస్వామ్యం ఇరు దేశాలకు గెలుపు లాంటిదని అభివర్ణించారు. ఈ భారీ ప్రాజెక్టు కేవలం ఇంధన ఉత్పత్తికే పరిమితం కాకుండా, అమెరికా ఇంధన భద్రతను గణనీయంగా పెంచనుంది. దీని ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, టెక్సాస్ ప్రాంత ఆర్థిక పురోగతికి ఇది కీలకం కానుంది. పర్యావరణ హితంగా ఉండేలా గ్రీన్ టెక్నాలజీని ఉపయోగించి ఇంధనాన్ని శుద్ధి చేయడం దీని ప్రత్యేకత. గతంలో పెట్రోలియం రంగంలో రిలయన్స్‌కు ఉన్న అపారమైన అనుభవం, ముఖ్యంగా జామ్‌నగర్ వంటి అతిపెద్ద రిఫైనరీల నిర్వహణ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకునే ట్రంప్ యంత్రాంగం ఈ డీల్‌కు మొగ్గు చూపినట్లు కనిపిస్తోంది. ఈ ఒప్పందం వల్ల అమెరికా చమురు దిగుమతుల పై ఆధారపడటం తగ్గి, అంతర్జాతీయ మార్కెట్లో తన పట్టును మరింత బిగించే అవకాశం ఉంది. ఇది అమెరికాలో ఇంధన ఉత్పత్తిని పెంచి, బిలియన్ డాలర్ల ఆర్థిక ప్రభావాన్ని తీసుకువస్తుంది. ప్రపంచంలోనే అత్యంత శుభ్రమైన శుద్ధి కర్మాగారంగా ఇది నిలుస్తుంది' అని ట్రంప్ పోస్టులో పేర్కొన్నారు. ఇప్పటికే 2024లో డల్లాస్ ప్రాంతానికి చెందిన స్టార్టప్ సంస్థ ఎలిమెంట్ ఫ్యూయల్స్ హోల్డింగ్స్ బ్రౌన్స్‌విల్లేలో దాదాపు 50 సంవత్సరాల తర్వాత పూర్తిగా కొత్త అమెరికన్ చమురు శుద్ధి కర్మాగారం నిర్మించేందుకు ప్రణాళికను తిరిగి ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే అమెరికా ఇంధన రంగంలో పెద్ద మార్పులు తీసుకురావడంతో పాటు భారత్`అమెరికా ఇంధన భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

---

### సుప్రీంకోర్టు చీవాట్లతోనైనా
# సర్కారు కళ్లు తెరిచేనా?

**ప్యాక్ చేసిన ఆహారంపై నిజాలను దాచడం నేరం కాదా? ప్రజల ప్రాణాల కంటే కార్పొరేట్ లాభాలే మిన్ననా?**




నిర్లక్ష్యపు అగాధంలో ప్రజారోగ్యం భారతదేశం ప్రస్తుతం ఒక భయానకమైన 'ఆరోగ్య అత్యవసర పరిస్థితి' వైపు పరుగెడుతోంది. ఒకవైపు అంటువ్యాధులపై విజయం సాధించామని సంబరపడుతున్న వేళ, మరోవైపు 'జీవనశైలి వ్యాధుల' పేరిట అతిగా శుద్ధి చేసిన ఆహారం మన ఇళ్లలోకి నిశ్శబ్దంగా మృత్యువును మోసుకొస్తోంది. ఈ నేపథ్యంలో, ఫిబ్రవరి 10న సుప్రీంకోర్టు వెలువరించిన ఆదేశం.. వ్యవస్థల మొద్దునిద్రను వదిలించే ఒక శక్తివంతమైన హెచ్చరిక. ముందస్తుగా నిల్వ చేసిన ఆహార పదార్థాలపై 'పొట్లాం ముందు భాగంలో హెచ్చరిక గుర్తుల' విషయంలో భారత ఆహార భద్రత మరియు ప్రమాణాల ప్రాధికార సంస్థ (FSSAI) వ్యవహరిస్తున్న తీరుపై అత్యున్నత న్యాయస్థానం వ్యక్తం చేసిన అసంతృప్తి.. ప్రజల ప్రాణాల కంటే పెట్టుబడిదారీ సంస్థల లాభాలే ప్రభుత్వానికి ముఖ్యం కావడాన్ని ఎత్తిచూపుతోంది. ఇప్పటివరకు జరిగిన సుదీర్ఘ చర్చలు కేవలం కాలయాపనకే తప్ప, సామాన్యుడి ఆరోగ్య రక్షణకు ఏమాత్రం పనికిరావని కోర్టు తేల్చిచెప్పడం గమనార్హం.

### నక్షత్రాల రేటింగ్... వినియోగదారుల కళ్లలో పొడిచే 'మెరిసే' కారం

గత కొన్నేళ్లుగా చర్చల్లో నలుగుతున్న 'భారతీయ పోషక విలువల రేటింగ్' అనేది ఒక పక్కా మోసం. ఆహారంలోని విషపూరితమైన అధిక చక్కెర, ఉప్పును దాచిపెట్టి, ఇతర పోషకాల ముసుగులో 'నక్షత్రాల గుర్తులు' ఇవ్వడం అంటే పేదవాడి ఆరోగ్యానికి సంస్థలు రాస్తున్న మరణశాసనమే. పొట్లాంపై మెరిసే నక్షత్రాలు చూసి అది ఆరోగ్యకరమని భ్రమపడే సామాన్యుడి అమాయకత్వాన్ని వ్యాపార సంస్థలు సొమ్ము చేసుకుంటున్నాయి. ఈ నక్షత్రాల విధానం అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉందని నియంత్రణ సంస్థలు చెబుతున్న మాటలు పచ్చి అబద్ధం. ఇది కేవలం సంస్థలు తమ నాణ్యత లేని ఉత్పత్తులను కూడా 'మంచివి' అని ముద్ర వేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన ఒక అడ్డదారి మాత్రమే. ఒక ఆహార పదార్థంలో 80 శాతం చక్కెర ఉండి, కేవలం 1 శాతం పండ్ల రసం ఉన్నంత మాత్రాన దానికి మూడు నక్షత్రాల గుర్తింపు ఇవ్వడం మేధోవంచన కాక మరేమిటి?

### చిన్నారి ప్రాయంలోనే రోగాల పడగ

అతిగా శుద్ధి చేసిన ఆహారాలు నేడు పసిపిల్లల ప్రాణాలను తోడేస్తున్నాయి. తక్కువ ధరకే లభించే చిరుతిళ్ల నుండి పిల్లలు తాగే ఆరోగ్య పానీయాల వరకు అన్నింటిలోనూ పరిమితికి మించిన ఉప్పు, పంచదార, రసాయనాలు ఉంటున్నాయి. దీని ఫలితంగానే భారతదేశం నేడు 'ప్రపంచ మధుమేహ రాజధాని'గా మారుతోంది. చిన్న వయసులోనే ఊబకాయం, రక్తపోటు, గుండెపోటు వంటి సమస్యలు రావడం ప్రకృతి వికారం కాదు, ఇది కృత్రిమ ఆహారం సృష్టిస్తున్న విలయం. మన దేశంలో ప్రతి ముగ్గురు పిల్లల్లో ఒకరు ఊబకాయంతో బాధపడుతున్నారనే నివేదికలు వణికిస్తున్నాయి. ఆహార పదార్థాలపై 'హెచ్చరిక ముద్రలు' వేయాలని కోరడం ఎవరికీ వ్యతిరేకం కాదు, అది వినియోగదారుల ప్రాథమిక హక్కు. కొనుగోలు చేసే సమయంలోనే 'ఇది నీ ప్రాణానికి హాని' అని స్పష్టంగా చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వ సంస్థల పై ఉంది.

### సమాచార గందరగోళం వర్సెస్ స్పష్టమైన హెచ్చరిక

పొట్లాం వెనుక భాగంలో కంటికి కనిపించని అక్షరాలతో ఇచ్చే పోషక విలువల పట్టిక ఒక మేధోవంచన. ఆ లెక్కలు చదవడానికి, అర్థం చేసుకోవడానికి ఒక సగటు భారతీయుడికి సమయం లేదు, ఆ స్థాయి అక్షరాస్యత కూడా అందరికీ లేదు. దీనికి భిన్నంగా, చిలీ లేదా మెక్సికో వంటి దేశాల్లో ఉన్నట్లుగా పొట్లాం ముందు భాగంలో 'హెచ్చరిక ముద్రలు' (ఉదాహరణకు నలుపు లేదా ఎరుపు రంగులో స్పష్టమైన సందేశం) ఉంటే అక్షరాస్యులే కాదు, చదువు రాని వారు కూడా ప్రమాదాన్ని పసిగట్టగలరు. నక్షత్రాల గుర్తులు అనేవి విషాన్ని పంచదారలో కలిపి ఇచ్చే ప్రయత్నం కాగా, హెచ్చరిక ముద్రలు విషాన్ని విషంగానే చూపించే సాహసం. వినియోగదారుడు ఏదైనా కొనేటప్పుడు అది తన శరీరానికి మంచిదా కాదా అని నిర్ణయించుకోవడానికి అవసరమైన సమాచారాన్ని సరళంగా అందించాలి. కానీ, ప్రస్తుత నిబంధనలు ఆ సమాచారాన్ని ఒక రహస్య సంకేతంలా మార్చేస్తున్నాయి.

### లాభాల వేటలో ప్రాణాలు బలి కావాలా?

ఆహార పరిశ్రమ ఎప్పుడూ తన లాభాల వేటలోనే ఉంటుంది. కఠినమైన నియమాలు వస్తే తమ విక్రయాలు పడిపోతాయని, అందుకే చర్చల పేరుతో దశాబ్దాల తరబడి ఈ ప్రక్రియను అడ్డుకుంటూనే ఉన్నాయి. బహుళజాతి సంస్థల ఒత్తిళ్లకు తలొగ్గి నియంత్రణ సంస్థలు ఉదాసీనంగా వ్యవహరించడం శోచనీయం. నియంత్రణలో పారదర్శకత ఉంటేనే నిజాయితీగా పనిచేసే స్వదేశీ సంస్థలకు మేలు జరుగుతుంది. రసాయనాలు, కృత్రిమ రంగులు తగ్గించి నాణ్యమైన ఉత్పత్తులు ఇచ్చే సంస్థలకే వినియోగదారుల మద్దతు ఉంటుంది. ప్రజల ఆరోగ్యం కంటే పారిశ్రామికాభివృద్ధి సూచికలే ముఖ్యం అనుకోవడం భవిష్యత్ తరాల నాశనానికి నాంది.

### సర్కారుకు ఇది పరీక్షా సమయం

ఆరోగ్యం అనేది రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కులో అంతర్భాగం. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి వ్యాపార సంస్థల గల్లా పెట్టెలు నింపడం ప్రజాస్వామ్య ద్రోహం కిందకే వస్తుంది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ అవకాశాన్ని ప్రభుత్వం వృథా చేయకూడదు. ఇకనైనా 'నక్షత్రాల'తో కప్పేసే ప్రయత్నం మానుకొని, నిర్బంధంగా హెచ్చరిక ముద్రలను అమలు చేయాలి. పారదర్శకత లేని నియంత్రణ సంస్థలు వ్యవస్థకు శాపాలు. రాబోయే వారాల్లో ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ప్రజారోగ్యం పట్ల భారత్ కు ఉన్న చిత్తశుద్ధిని నిరూపిస్తుంది. లాభాల కన్నా ప్రజల ప్రాణాలే ముఖ్యం అని చాటిచెప్పాల్సిన సమయం ఇది. ఆరోగ్యవంతమైన దేశమే అభివృద్ధి చెందిన దేశం అని పాలకులు గుర్తించినప్పుడే మనందరి భవిష్యత్తు సురక్షితంగా ఉంటుంది.

**వెంక గారి భూమయ్య**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**

---

# సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

**క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే సమస్యల ఆకళింపు**
**2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు**
**ఉగాదికి 2.50 లక్షల లబ్ధిదారులకు సామూహిక గృహప్రవేశాలు**
**రానున్న కాలంలో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గించేలా చర్యలు**
**సౌర వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలి**
**కలెక్టర్లకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం**

**అమరావతి, నినాదం:**

సంక్షేమం, అభివృద్ధిపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని సీఎం

చంద్రబాబు సూచించారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. తరచూ క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకోవాలన్నారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. కలెక్టర్లకు వివిధ అంశాలపై లక్ష్యాలను సీఎం నిర్దేశించారు. అధికారులు`ప్రజాప్రతినిధుల కార్యక్రమాలపై సీఎం కార్యాచరణ ప్రకటించారు. గడిచిన 20 నెలల్లో కీలకమైన పాలనా మార్పులు తీసుకొచ్చాం. ప్రభుత్వం తీసుకొచ్చే విధానాలు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయి. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు తీసుకొచ్చాం. నిర్దేశిత లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా అమలు చేయాలి. సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలి. ఎక్కడా చిన్న పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా అమలు చేయాలన్నారు. ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్ధిదారులకు సామూహిక గృహప్రవేశాలు చేయిస్తాం. గత పాలనలో ట్రూ అప్ పేరిట విద్యుత్ ఛార్జీల భారం వేస్తే.. మేం ట్రూడౌన్ చేశాం. రాబోయే రోజుల్లో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గిస్తాం అని తెలిపారు. మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల కాన్ఫరెన్స్ పెట్టి ప్రభుత్వ విధానాలపై క్లారిటీ ఇస్తున్నామని తెలిపారు. వెల్ఫేర్, డెవలప్‌మెంట్, గుడ్ గవర్నెన్స్ బ్యాలెన్సింగ్ చాలా అవసరమని చెప్పారు. వర్చువల్, ఫిజికల్ వర్కింగ్ ఈరోజు రియాలిటీగా మారుతోందని సీఎం అన్నారు. 'పర్వాలేదు' అనే ఉదాసీనత కూడా చేయాల్సిన పనులపై ప్రభావం చూపుతాయని తెలిపారు. గతంలో విజన్ 2020 పెట్టినప్పుడు చాలామంది విమర్శించారని.. ఇప్పుడు అది ఫలితాన్ని ఇవ్వడంతో 2047వైపు అందరూ చూస్తున్నారని సీఎం అన్నారు.

ఈ కాన్ఫరెన్స్‌లో నిర్దిష్టమైన టార్గెట్‌లను ఫిక్స్ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈసారి 15 పాయింట్లను ఈ ఏడాది లక్ష్యాల కింద ఇస్తున్నట్లు చెప్పారు. 20 నెలల్లో సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశామని అన్నారు. ఏ సంక్షేమ కార్యక్రమం ఎప్పుడు చేస్తామో ముందే చెబుతామని.. దానికి తగ్గ ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. ఈ నెలలో 13వ 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు సీఎం. కేంద్రం ఇచ్చే నిధులతో పాటు రాష్ట్రం కూడా రైతుల ఖాతాల్లో మిగతా సొమ్మును జమ చేస్తుందన్నారు. రైతు సంఘాలు, సాగునీటి సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలు ఇలా వేర్వేరు ప్రతినిధులతో కలిసి 'రైతన్నా వి కోసం' కార్యక్రమాన్ని సమర్థంగా తీసుకెళ్లామని సీఎం తెలిపారు. ఖరీఫ్‌కు ఇప్పటి నుంచే ప్రిపరేటరీ వర్క్ చేయాలని సీఎం సూచించారు. మే 15న నీటిని విడుదల చేస్తున్నామని, ఈ సీజన్లో ముందుగానే నీరు ఇస్తామన్నారు. ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్ధిదారులకు సామూహిక గృహ ప్రవేశాలు చేయిస్తామని చెప్పారు. దివ్యాంగులకు 'ఇంద్రధనస్సు' పేరుతో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. చరిత్రలోనే తొలిసారి విద్యుత్ రంగంలో ట్రూ డౌన్ చార్జీలను ప్రవేశపెట్టామని.. వినియోగ దారులకు బెనిఫిట్ వచ్చేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. విద్యుత్ చార్జీలను 39 పైసలు తగ్గిస్తున్నామని.. తద్వరా వినియోగదారులపై భారం భారీగా తగ్గనుందన్నారు. 6 లక్షల సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేయాలనేది పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవం




సందర్భంగా లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని నిర్ణయించామని సీఎం అన్నారు. అయితే ఏడాదిలోనే లక్షా 15వేల మందిని తయారు చేశామన్నారు. ఈ ఏడాది 5 లక్షల మందిని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఎస్టోనియా, ఇజ్రాయిల్, సింగపూర్‌లు ఎంట్రపెన్యూర్‌లను తీసుకువచ్చారని.. ఏపీలో కూడా ప్రతీ వెయ్యి మందికి ఒక స్టార్టప్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పినట్టు అగ్రిటెక్ కోసం ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌ను డీమ్డ్ యూనివర్సిటీగా తేవాలనే ఆలోచన ఉందని

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పాదన ఓ సంపాదనా మార్గంగా మారాలని సీఎం చంద్రబాబు అన్నారు. వన్ ఫ్యామిలీ, వన్ ఎంటప్రెన్యూర్ కింద 1.12 లక్షల మంది మహిళా మైక్రో ఎంటప్రెన్యూర్‌లు తయారయ్యారని తెలిపారు. మే 15 నుంచే సాగుకు సిద్ధం అవుదామని.. ఏఐ అగ్రానమిస్ట్ సేవలు కూడా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతీ వ్యవసాయదారుడికి ఏఐ అగ్రానమిస్ట్ సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. సమర్థ నీటి నిర్వహణ చాలా కీలకమైన అంశమని.. నీటి భద్రత కోసం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 1.82 వి టర్ల మేర భూగర్భజలాలు గడిచిన రెండు నెలల్లో పెరిగాయన్నారు. మార్చి 1 నాటికి 8.10 వి టర్లలో భూగర్భ జలాలు ఉన్నాయని వెల్లడించారు. 90 రోజుల పాటు ఏప్రిల్ 1 నుంచి జూన్ నెలాఖరు వరకూ నీటి సంరక్షణా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. నో సబ్ మె జ్గం న్స్ విధానంలో కాలువల పూడికలు, చెరువుల లింకేజి లాంటి కార్యాచరణ చేపట్టాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 614 టీఎంసీల నీళ్లు రిజర్వాయర్లలో ఉన్నాయని సీఎం అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో సాగు సీజన్‌ను ముందుకు తీసుకువచ్చేలా ప్రణాళిక చేస్తున్నామని వెల్లడించారు. భూగర్భ జలాలు పెరిగితే ప్రభుత్వం ఇస్తున్న రూ.14 వేల కోట్ల విద్యుత్ సబ్సిడీలు భారం తగ్గుతుందన్నారు. వెలిగొండను జూలై నాటికి పూర్తి చేసి నీటిని ఇస్తామని... 30 ఏళ్ల క్రితం తానే శంకుస్థాపన చేశానని గుర్తుచేశారు. పోలవరం ప్రాజెక్ట్‌ను 2027లో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. ఉత్తరాంధ్ర, రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులు ప్రాధాన్యం క్రమంలో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. 2027 మార్చి నాటికి భూవివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఎక్కడా భూ వివాదాలు ఉండకూడదన్న లక్ష్యంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు. పిటిషన్ కల్చర్‌ను తగ్గించేలా చర్యలు చేపట్టాలన్నారు. వాస్తవాలన్నీ పోర్టల్లో పెడితే వివాదాలు తగ్గుతాయన్నారు. పీజీఆరఎస్ ద్వారా ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కారం కావాలని... అకౌంటబిలిటీ ఫిక్స్ చేయాలని తెలిపారు. భూ వివాదాలు లేకపోతే 70 శాతం సమస్యలు తగ్గుతాయని కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, మంత్రులు పాల్గొన్నారు.


# రాగుల్లో ఎన్నో పోషకాలు!

రాగుల్లో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. అందుకే.. చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రతిఒక్కరూ రాగి జావ తాగాలని సూచిస్తుంటారు ఆరోగ్య నిపుణులు.. వాస్తవానికి రాగి జావ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే సంప్రదాయ ఆహారం.దీనిని రోజుకొకసారి తీసుకోవడం వల్ల పొట్టలో చల్లదనం లభించడంతో పాటు ఆరోగ్యపరంగా అనేక లాభాలు చేకూరుతాయి. రాగులలో క్యాల్షియం, ఐరన్, ప్రోటీన్, ఫైబర్, మినరల్స్, అయోడిన్ వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కొవ్వులు చాలా తక్కువగా ఉండటం, ముఖ్యంగా అసంతృప్త కొవ్వును కలిగి ఉండటం వల్ల ఇది చాలా సులభంగా జీర్ణమైపోతుంది. అంతేకాకుండా.. ఇది ఎముకలను బలోపేతం చేసి, తక్షణ శక్తిని అందిస్తుంది.

**రాగి జావ ఆరోగ్య ప్రయోజనాలు:**
బరువు నియంత్రణ: రాగుల్లో ట్రిప్టోఫాన్ అనే అమినో ఆమ్లం ఉండటం వల్ల ఇది ఆకలిని తగ్గిస్తుంది. ఫలితంగా, అధిక ఆహారం తీసుకోవడాన్ని నియంత్రించి, బరువును నియంత్రణలో ఉంచుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి రాగి జావ లేదా సంగటి మంచి ప్రయోజనం అందిస్తుంది.




**ఎముకల దృఢత్వం:**



రాగులలో క్యాల్షియం పుష్కలంగా లభిస్తుంది. దీన్ని ప్రతిరోజూ తీసుకోవడం వల్ల ఎముకలు దృఢంగా ఉంటాయి. పిల్లల ఎదుగుదలకు కూడా ఇందులో ఉండే క్యాల్షియం తోడ్పడుతుంది.

**రక్తహీనత నివారణ:**



రాగులలో ఐరన్ మోతాదు ఎక్కువగా ఉంటుంది. రక్తహీనతతో బాధపడేవారు దీనిని తరచూ తీసుకోవడం ద్వారా మంచి ఫలితం పొందవచ్చు.

**రోగనిరోధక శక్తి పెరుగుతుంది:**
రాగి పిండిలో విటమిన్ సి కూడా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది.

**రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ:**
రాగి జావ వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అదుపులో ఉంటాయి. మధుమేహగ్రస్తుల్లో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి ఇది సహాయపడుతుంది.

**జీవక్రియల మెరుగుదల:**
రాగిలోని పోషకాలు కండరాల ఆరోగ్యానికి, రక్తం తయారవ్వడానికి, జీవక్రియలు సాఫీగా జరగడానికి దోహదపడతాయి..

**ఫైబర్ ప్రయోజనాలు:** రాగుల్లోని ఫైబర్ కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. దీని వల్ల అధికంగా ఆహారం తీసుకోవడం తగ్గి, జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది.

### రాగి జావ ఎలా తయారు చేయాలి.. ఎప్పుడు తీసుకోవాలి..?



రాగి జావను సులభంగా తయారు చేసుకోవచ్చు..
ముందుగా నీటిలో కొంచెం (2-3 స్పూన్ల పిండిని కలుపుకోవాలి..
ముద్దలు కాకుండా చూడాలి..
అలాగే.. రెండు, మూడు గ్లాసుల నీటిని వేడి చేసి.. దానిలో ఈ రాగి పిండి వేస్తూ కలుపుకోవాలి..
సరిపడినంత ఉప్పు వేసుకుంటే సరిపోతుంది. అయితే.. రాగి జావను ఉదయం పూట ఖాళీ కడుపుతో తీసుకోవడం అత్యంత ఆరోగ్యకరం.. టిఫిన్ గా కూడా తీసుకోవచ్చు లేదా.. టిఫిన్ కంటే ముందు కూడా రాగి జావ తాగొచ్చు.. అంతేకాకుండా.. రాత్రి నిద్రకు ముందు కూడా దీనిని తీసుకోవచ్చు. రాగి జావలో మజ్జిగ, పెరుగు కూడా కలుపుకుని తీసుకోవచ్చు.. దీనికి తోడు కొంచెం పచ్చి మిర్చి, ఉల్లి తురుము జోడించుకుంటే.. రుచి పెరుగుతుంది.. ఇలా తీసుకోవడం వల్ల ఎండలో వేడి చేయకుండా శరీరాన్ని చల్లగా ఉంచుతుంది.




# ఇలా చేస్తే మైగ్రేన్ హెడేక్ రమ్మన్నా రాదు..



మైగ్రేన్ తలనొప్పి, లేదా పార్శ్వపు నొప్పి, చాలామందిని బాధించే సమస్య. ఈ సమస్యను తగ్గించడానికి కొన్ని సహజ పద్ధతులను ఆచరించడం ద్వారా మంచి ఉపశమనం పొందవచ్చని డాక్టర్లు చెబుతున్నారు.

అయితే, ఈ సమాచారం విద్యా ప్రయోజనాల కోసం మాత్రమే ఉద్దేశించబడింది. ఎటువంటి పద్ధతులను పాటించే ముందు వైద్య నిపుణులను సంప్రదించడం తప్పనిసరి.

మైగ్రేన్‌ను తగ్గించడానికి ఇక్కడ ఐదు ముఖ్యమైన మార్గాలు ఉన్నాయి:

1. తగినంత నీరు త్రాగాలి:
రోజుకు నాలుగు నుండి ఐదు లీటర్ల మంచి నీటిని త్రాగడం వల్ల శరీరంలో రక్త ప్రసరణ వ్యవస్థ మెరుగుపడుతుంది, ముఖ్యంగా మెదడుకు రక్త ప్రసరణ బాగా జరుగుతుంది. ఇది జీర్ణవ్యవస్థను కూడా ఆరోగ్యంగా ఉంచుతుంది.

**2.క్రమం తప్పకుండా మల విసర్జన:**
రోజుకు రెండుసార్లు మల విసర్జన చేయడం శరీరంలోని వ్యర్థాలను తొలగించి, జీర్ణవ్యవస్థను శుభ్రంగా ఉంచుతుంది, ఇది తలనొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది.

**3. కాఫీ, టీలకు దూరంగా ఉండాలి:**



కాఫీ, టీలలోని కెఫిన్‌ను పూర్తిగా మానేయడం మైగ్రేన్ తీవ్రతను తగ్గించగలదు.

**4. పండ్ల అల్పాహారం:**



తలనొప్పి తగ్గే వరకు కనీసం వారం నుండి పది రోజుల పాటు అల్పాహారంగా తీయటి పండ్లను మాత్రమే తీసుకోవాలి. ఇది శరీరాన్ని శుభ్రపరిచి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

**5. ప్రతిరోజూ తలస్నానం:**
ప్రతి ఉదయం తలస్నానం చేయడం వల్ల మెదడుకు చల్లదనం లభించి, రక్త ప్రసరణ పెరుగుతుంది. ఇది తలనొప్పిని తగ్గించి, మెదడును ప్రశాంతంగా ఉంచడానికి తోడ్పడుతుంది. ఈ ఐదు పద్ధతులను అనుభవజ్ఞులైన నేచురోపతి డాక్టర్ల సలహా మేరకు పాటించడం ద్వారా మైగ్రేన్ నుంచి ఉపశమనం పొందవచ్చని డాక్టర్లు చెబుతున్నారు.

# ఇది ఆకు కాదు అమృతం అన్నా తక్కువే..
## 100 రోగాలు ఎదుర్కొనే గుణాలు..

**తిప్పతీగ, సహజంగా పొలాల గట్లపై, పిచ్చి పొదలలో పెరిగే ఒక ఔషధ మొక్క. దీనిని ఆయుర్వేద వైద్య శాస్త్రంలో ఎప్పటినుంచో ఉపయోగిస్తున్నప్పటికీ, కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో దీని ప్రాధాన్యత మరింత పెరిగింది. తిప్పతీగలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయని, ముఖ్యంగా రోగనిరోధక శక్తిని పెంచడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుందని శాస్త్రీయ పరిశోధనలు నిరూపించాయి.**



తిప్పతీగలోని ఫైటోకెమికల్స్: తిప్పతీగలో 35 రకాలకు పైగా శక్తివంతమైన ఫైటోకెమికల్స్ ఉన్నాయని గుర్తించారు. వీటిలో ముఖ్యంగా 15 రకాల ఆల్కలాయిడ్స్, 6 రకాల గ్లైకోసైడ్స్, 5 రకాల డైటెర్పినాయిడ్స్, 4 రకాల స్టిరాయిడ్స్, 5 రకాల ఆలిఫాటిక్ కాంపౌండ్స్ ఉన్నాయి. ఈ రసాయనాల సమ్మేళనమే తిప్పతీగకు దాని ఔషధ గుణాలను అందిస్తుంది.

**శాస్త్రీయ పరిశోధనలు:**
2016లో లక్నోలోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడిసినల్ అండ్ అరోమాటిక్ ప్లాంట్స్ (జ×హీూా) 170 పరిశోధనా పత్రాల సారాంశాన్ని విశ్లేషించి, తిప్పతీగ రోగనిరోధక వ్యవస్థపై సానుకూల ప్రభావాలను నిర్ధారించింది.

**రోగనిరోధక శక్తిని పెంచే విధానం:**



1. ు హెల్పర్ కణాల పెంపు: వైరస్‌లు లేదా బ్యాక్టీరియాలు శరీరంలోకి ప్రవేశించిన వెంటనే వాటిని గుర్తించి, రోగనిరోధక వ్యవస్థకు సమాచారం అందించే ముఖ్యమైన కణాలు ు హెల్పర్ కణాలు. తిప్పతీగ ఈ కణాల సంఖ్యను గణనీయంగా పెంచుతుంది. ఫలితంగా, శరీర రక్షణ వ్యవస్థ త్వరితగతిన స్పందించి, దాడిని సమర్థవంతంగా ఎదుర్కొంటుంది.

2. మాక్రోఫేజ్ కణాల క్రియాశీలత: ు హెల్పర్ కణాలు సమాచారం ఇచ్చిన వెంటనే, రక్తంలో సంచరించే మాక్రోఫేజ్ కణాలు (డిఫెన్స్ ట్రైనింగ్ పొందిన మోనోసైట్‌లు) రంగంలోకి దిగుతాయి. ఈ కణాలు వైరస్‌లు, బ్యాక్టీరియాలను మింగివేస్తాయి. తిప్పతీగ ప్రభావంతో మాక్రోఫేజ్ కణాల లోపల ఉండే లైసోజోమ్‌ల సంఖ్య పెరుగుతుంది, ఇవి మింగబడిన సూక్ష్మక్రిములను త్వరితగతిన భస్మం చేసి శరీరానికి హాని చేయకుండా చేస్తాయి.

3. యాంటీబాడీల ఉత్పత్తి: తిప్పతీగ దీ కణాలను ప్రేరేపించి, యాంటీబాడీల ఉత్పత్తిని పెంచుతుంది. ఈ యాంటీబాడీలు భవిష్యత్తులో అదే వైరస్ లేదా బ్యాక్టీరియా మళ్లీ దాడి చేసినప్పుడు శరీరాన్ని రక్షించడంలో సహాయపడతాయి.

**యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు:**

ఊబకాయులలో ప్రయోజనం: తిప్పతీగలో ఉండే అరబినో గాలాక్టిన్ అనే రసాయనం ఊబకాయులలో అధిక ఇన్ఫ్లమేషన్ నుండి రక్షణ కల్పిస్తుంది. వైరల్ ఇన్ఫెక్షన్లు వచ్చినప్పుడు ఊబకాయులలో ఇన్ఫ్లమేషన్ మరింత తీవ్రమై పరిస్థితి విషమించకుండా ఇది సహాయపడుతుంది.

**హానికర రసాయనాల నియంత్రణ:**
వైరస్ లేదా బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లు వచ్చినప్పుడు శరీరంలో ఇంటర్‌లూకిన్-6 వంటి కొన్ని రసాయనాలు అధికంగా విడుదలవుతాయి. ఇవి శరీరంలో ఇన్ఫ్లమేషన్‌ను పెంచి, ఊపిరితిత్తులు వంటి అవయవాలకు నష్టం కలిగిస్తాయి. తిప్పతీగలోని రసాయనాలు ఈ హానికర కెమికల్స్ విడుదలను తగ్గించి, శరీరం ఇన్ఫ్లమేషన్ నుంచి త్వరగా కోలుకోవడానికి సహాయపడతాయి.

**తిప్పతీగను ఎలా ఉపయోగించాలి?**

**తాజా ఆకులు :**
తిప్పతీగ ఆకులను బాగా కడిగి ముద్దగా నూరి, కొద్దిగా తేనె కలిపి తీసుకోవచ్చు. లేదా, ఆకులను నీటిలో వేసి (ఒక లీటరు నీరు సగం అయ్యేంత వరకు) మరిగించి, వడగట్టిన కషాయాన్ని తేనెతో కలిపి త్రాగవచ్చు.

**తిప్పతీగ పొడి :**



మార్కెట్‌లో లభించే తిప్పతీగ పొడిని ఒక స్పూన్ తీసుకుని తేనెతో కలిపి నేరుగా తినవచ్చు. లేదా, ఒక స్పూన్ పొడిని 100-150 మి.లీ నీటిలో వేసి, అది సగం అయ్యేంత వరకు మరిగించి, వడగట్టి, తేనెతో కలిపి డికాక్షన్ లాగా తీసుకోవచ్చు. తిప్పతీగను ఈ వివిధ రూపాల్లో ఉపయోగించడం ద్వారా, శరీర రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేసి, వైరస్లు.. బ్యాక్టీరియాలతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు. ఈ ప్రయోజనాలన్నీ శాస్త్రీయంగా నిరూపితమైన వాస్తవాలు.

### రైల్వే ప్రయాణికులకు షాకింగ్ న్యూస్..
# క్యాటరింగ్ సేవలు నిలిపివేత..?

నినాదం మార్కెట్

గల్ఫ్ దేశాల్లో యుద్ధ ప్రభావంతో అక్కడి నుంచి రావాల్సిన సరఫరా నిలిచిపోవడంతో దేశంలో గ్యాస్ సంక్షోభం తీవ్ర స్థాయిలో ఏర్పడింది. దేశంలోని హోటల్స్, రెస్టారెంట్లపై ఇది ప్రభావం చూపుతుండగా..

రైల్వే క్యాటరింగ్ సేవలపై కూడా ఎఫెక్ట్ పడింది. రైళ్లల్లో తాజా ఆహారాన్ని ప్రయాణికులకు రైల్వేశాఖ సరఫరా చేస్తోంది. అయితే గ్యాస్ కొరత వల్ల ఆహార పదార్థాలను వండటంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. దీంతో క్యాటరింగ్ సర్వీసులను కొన్ని రోజుల పాటు ఆపేయాలని రైల్వేశాఖ భావిస్తోన్నట్లు సమాచారం. అయితే రైల్వే బోర్డు దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్లో టికెట్‌తో పాటు ఫుడ్ బుక్ చేసుకున్నవారికి రైళ్లల్లోనే తాజా ఆహార పదార్థాలను అందిస్తున్నారు. క్యాటరింగ్ సర్వీసులను నిలిపివేస్తే.. ఫుడ్ బుక్ చేసుకున్నవారికి ఐఆర్‌సీటీసీ రీఫండ్ ఇవ్వనుంది.

**క్యాటరింగ్ సేవలు నిలిపివేత..?**



రైల్వే ప్రయాణికులకు అందించే ఫుడ్ ఐఆర్‌సీటీసీ బేస్ కిచెన్‌లో తయారవుతుంది. దీనిని పాంట్రీ కార్లకు పంపించే ముందు తయారుచేస్తారు. ప్రతీ రోజు ఐఆర్‌సీటీసీ బేస్ కిచెన్, ఆన్ బోర్డ్ క్యాటరింగ్ సిస్టమ్‌ల ద్వారా దేశవ్యాప్తంగా సుమారు 17 లక్షల భోజనాలు అందిస్తున్నారు. ఎల్పీజీ గ్యాస్ సరఫరా ఇలాగే కొనసాగితే క్యాటరింగ్ సేవలను నిలిపివేయాలని ఐఆర్‌సీటీసీ వర్గాలు భావిస్తున్నాయి. ఎల్పీజీ లభ్యతలో అంతరాయం కలిగితే భోజనం తయారీ, రైళ్లకు సరఫరాపై ప్రభావం చూపుతుందని రైల్వే అధికారులు చెబుతున్నారు. ప్రయాణికులు ఇప్పటికే భోజనం బుక్ చేసుకుని ఉంటే తిరిగి వాటికి డబ్బులు చెల్లిస్తామని అన్నారు. ఇప్పటికే గ్యాస్ కొరత వల్ల ప్రపంచవ్యాప్తంగా అన్ని నగరాలు, పట్టణాల్లో హోటల్స్, రెస్టారెంట్లు మూతపడుతున్నాయి. దీంతో వ్యాపారులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. అదే తరహాలో రైల్వేశాఖపై కూడా ఇది ప్రభావం చూపనుంది.

**రైల్వే స్టేషన్లలో ఇండక్షన్ స్టవ్‌లు**

ఇక వంట గ్యాస్ కొరత క్రమంలో ప్రయాణికులకు ఆహార సేవల్లో అంతరాయం కలగకుండా ఐఆర్‌సీటీసీ కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. రైల్వే స్టేషన్లలోని క్యాటరింగ్ యూనిట్లు, ఫుడ్ ప్లాజాలకు కీలక ఆదేశాలిచ్చింది. మైక్రోవేవ్, ఇండక్షన్ కుక్కర్లను వినియోగించాలని సూచించింది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చూసుకోవాలని తెలిపింది. రైల్వే స్టేషన్లలోని క్యాటరింగ్ యూనిట్లు రెడీ టు ఈట్ ఆహారాన్ని నిల్వ చేసుకోవాలని సూచించింది. ప్రయాణికులకు ఆహారం, పానీయాల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించింది. రైల్వే స్టేషన్లలోని క్యాటరింగ్ యూనిట్లు, ఫుడ్ ప్లాజాలు అన్నీ ఈ ఆదేశాలను పాటించాలని సూచించింది. రైల్వే స్టేషన్లలో జన్ ఆహారర్ వంటి అవుట్లెట్లలో సాధారణ కార్యకలాపాలు జరిగేలా చేసేందుకు ఐఆర్‌సీటీసీ నిర్ణయం తీసుకుంది.

### వార్.. మార్కెట్లు మళ్లీ బేజార్: సెన్సెక్స్ 1300 పాయింట్లు డౌన్




దేశీయ మార్కెట్లు బుధవారం భారీ నష్టాల్లో ముగిశాయి .అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు, ఇరాన్ యుద్ధం ద్రవ్యోల్బణం, వృద్ధిపైన ప్రభావం చూపుతుందన్న ఆందోళనలు మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దాంతో సెన్సెక్స్ 1300 పాయింట్ల మేర పతనమైంది. నిఫ్టీ 23,900 దిగువన ముగిసింది.

ఉదయం సెన్సెక్స్ స్తబ్దుగా 78,238 వద్ద ప్రారంభమైంది (క్రితం ముగింపు 78,205). ఒక దశలో 78,324 గరిష్ఠానికి చేరింది. తర్వాత సూచీలు భారీగా పతనమయ్యాయి. సెన్సెక్స్ 1342 పాయింట్ల మేర కుంగి.. 76,863 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 394 పాయింట్లు క్షీణించి, 23,866 వద్ద ముగిసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 19 పైసలు పడిపోయి 92.04గా ఉంది.

నిఫ్టీ సూచీలో జియో ఫైనాన్షియల్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, సన్ ఫార్మా, కోల్ ఇండియా, ఎన్‌టీపీసీ షేర్లు రాణించాయి. బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్ , బజాజ్ ఫిన్‌సర్వ్, ఎం అండ్ ఎం, ఐషర్ మోటార్స్ స్టాక్స్ నష్టపోయాయి. పశ్చిమాసియాలో యుద్ధం ముగింపుపై స్పష్టత లేకపోవడం, చమురు ధరల్లో అస్థిరతలు, విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కొనసాగడం నష్టాలకు దారితీశాయి.

### గూగుల్ క్రోమ్‌లో జెమినై.. తెలుగు సహా ఎనిమిది భాషల్లో


గూగుల్ తన క్రోమ్ బ్రౌజర్‌లో జెమినై సేవలను మరింత విస్తరిస్తోంది. గూగుల్ క్రోమ్‌లో ఎంపిక చేసిన మార్కెట్లలో జెమినై ఏఐ అసిస్టెంట్‌ను పరిచయం చేసిన గూగుల్.. తాజాగా భారత్ సహా మరికొన్ని దేశాలకు తీసుకొచ్చింది. క్రోమ్ సైడ్ ప్యానెల్‌లో కుడివైపు పై భాగంలో ఈ ఎక్స్‌టెన్షన్ కనిపిస్తుంది. దీని సాయంతో ఆ వెబ్‌పేజీలోని అంశాల గురించి జెమినై ద్వారా సమాధానాలు తెలుసుకోవచ్చు. దీంతో పాటు ఈ ఏఐ ఫీచర్‌ను తెలుగు, తమిళం సహా 8



ప్రాంతీయ భాషల్లో వినియోగించే సదుపాయాన్నీ గూగుల్ తీసుకొచ్చింది.

ఇదే ఫీచర్‌ను 2025 సెప్టెంబర్‌లో అమెరికా సహా కొన్ని మార్కెట్లలో గూగుల్ అందుబాటులోకి తెచ్చింది. ఇప్పుడు భారత్, న్యూజిలాండ్ వంటి దేశాల్లో జెమినై అసిస్టెంట్ సేవలను ప్రారంభించింది. అయితే, అమెరికా వెర్షన్‌లో ఆటో బ్రౌజ్ ఫీచర్ ఉండగా.. ఇండియా వెర్షన్‌లో మాన్యువల్‌గా టాస్కులు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి డెస్క్‌టాప్, ఐఓఎస్ యూజర్లకు తొలుత ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. అత్యాధునిక జెమినై 3.1 ఏఐ మోడల్ క్రోమ్‌లో అందుబాటులో ఉంటుంది.

# అమెరికాలో రిలయన్స్ భారీ పెట్టుబడి ప్రకటించిన ట్రంప్




ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ అమెరికాలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది. టెక్సాస్‌లోని బ్రౌన్స్‌విల్లే ప్రాంతంలో రిలయన్స్ భాగస్వామ్యంతో భారీ చమురు శు ద్ధి కేంద్రం ఏర్పాటుకానున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (ఐశీఅ్ఞ్రీఎ ఎ్బీఎజూ) ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం విలువ 300 బిలియన్ డాలర్లు అని వెల్లడించారు. ఈ మేరకు ఆయన ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు.
దాదాపు 50 ఏళ్ల తర్వాత అమెరికాలో కొత్త చమురు శుద్ధి కేంద్రాన్ని నిర్మిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. 300 బిలియన్ డాలర్ల ఈ ఒప్పందాన్ని చరిత్రాత్మకంగా అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు వల్ల వేలాది మందికి ఉద్యోగాలు రావడంతో పాటు టెక్సాస్ ఆర్థికప రంగా వృద్ధి చెందుతుం దన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన భారత్‌లోని భాగస్వాములు, రిలయన్స్ ఇండస్ట్రీస్‌కి ట్రంప్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌తో అమెరికా ఇంధన ఉత్పత్తి పెరిగే అవకాశం ఉందని, ఎగుమతులు పెంచేందుకు సాయపడుతుందని వెల్లడించారు. ఇది ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్రమైన శుద్ధి కర్మాగారం అవుతుందన్నారు.

# జనాభా అన్నీటికి ప్రామాణికం

## కలెక్టర్ చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి, మార్చి 11 (నినాదం):** జనాభ అన్నింటికీ ప్రామాణికం అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో 2027 జనగణన పై ఏర్పాటు చేసిన 3 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక దేశానికి జనగణన అతి ముఖ్యమని, ముఖ్యంగా దేశ అభివృద్ధి జనాభా పైనే ఆధారపడి ఉంటుందని, ప్రజలకు అవసరమైన పథకాల రూపకల్పనలో, అలాగే ఇతర అంశాలలో జనాభా కీలక పాత్ర వహిస్తుందని అన్నారు. అన్నింటికీ ప్రామాణికం జనాభానే అని, ఆ ప్రాంత జనాభాను బట్టి నిధుల కేటాయింపు, అభివృద్ధి ఆధారపడి ఉంటుందని, అందువల్ల జన గణను అందరూ సీరియస్ గా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత మొదటిసారిగా జన గణన చేపట్టడం జరుగుతున్నదని, జనగణ కై ప్రభుత్వం జారీ చేసిన నియమ నిబంధనలు, హ్యాండ్ బుక్స్ అన్నిటిని జాగ్రత్తగా చదువుకోవాలని చెప్పారు. జనగణన రెండు విభాగాలుగా నిర్వహించడం జరుగుతుందని, కుటుంబాలు,మనుషుల లెక్కలు సేకరించడం జరుగుతుందన్నారు. 2027 జన గణనలో భాగంగా డిజిటల్ పద్ధతిలో జనగణన నిర్వహించడం జరుగుతుందని, సరైన సమాచారంతో జనగణన చేపట్టాలని ఆయన కోరారు. జిల్లాలోని తిప్పర్తి మండలంలో పైలట్ ప్రాజెక్టు పద్ధతిన జనగణన నిర్వహించడం జరిగిందని, ఎన్నికల మాదిరిగానే జనగణనను నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు చార్జ్ ఆఫీసర్లుగా ఉన్నందున సరైన వ్యక్తులను సూపర్వైజర్లుగా నియమించాలని, ఆరుగురు ఎన్యూమరేటర్లకు ఒక సూపర్వైజర్ ను నియమించాలని, మార్చి 31 నాటికి వీరిని నియామకం పూర్తిచేయాలని, అలాగే ఈ నెల 12లోగా టెక్నికల్ అసిస్టెంట్లను నియమించాలని, ఈనెల 21 నుంచి 23 వరకు టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి 600 నుండి 700 జనాభాకు ఒక ఎన్యూమరేటర్ ను నియమించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. రాష్ట్ర సెన్సెస్ డైరెక్టర్ కార్యాలయ జాయింట్ డైరెక్టర్ రఘు మాట్లాడుతూ జన గణనలో సూపర్వైజర్ తో పాటు, ఎన్యూమరేటర్లు, చార్జ్ ఆఫీసర్ల పాత్ర కీలకమని అన్నారు. జనగణనను ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహించేందుకు ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని, 2011లో నిర్వహించిన జనగణన 16 సంవత్సరాల తర్వాత తిరిగి ఇప్పుడు నిర్వహించడం జరుగుతున్నదని, ఈ విడత యాప్ లో ఎన్యుమరషన్ చేయడం జరుగుతుందని, ఉందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తాసిల్దార్లు తదితరులు ఉన్నారు.

# రైతు భరోసా...వడ్ల బోనస్ వెంటనే విడుదల చేయాలి

## బీజేపీ మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్



**మహాముత్తారం, మార్చి 11(నినాదం):** రైతులకు బోనస్, టీజీబీ బ్యాంకు ఖాతా కలిగిన రైతులకు వడ్ల బోనస్ వేయకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ మండిపడ్డారు. ఎలక్షన్ కోసం,రైతుల ఓట్ల కోసం తప్ప రైతుల సంక్షేమం ఈ ప్రభుత్వానికి పట్టదా అని ధ్వజమెత్తారు. టిజిబి బ్యాంకు ఖాతాలు కలిగిన రైతులకు బ్యాంకు సమస్య వల్ల అని కారణాలు చెప్పి వడ్ల బోనస్ వేయకుండా కాలయాపన చేస్తుందని ఆయన ఆరోపించారు. మాటలతో మభ్యపెట్టడం తప్ప రైతులకి ఈ ప్రభుత్వం చేసిందేమి లేదన్నారు. ప్రభుత్వం ఏర్పడి 3 సంవత్సరాలు దగ్గరకు వచ్చినా రైతు భరోసా రెండు సార్లు వేసి చేతులు దులుపుకుందన్నారు. ఇప్పటికైనా రైతులకు రైతు భరోసా వడ్ల బోనస్ వేయాలని, లేకుంటే బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు డా. రఫీ, మండల ఉపాధ్యక్షుడు లింగమల్ల సడువలి రావు, బీజేవైఎం మండల అధ్యక్షుడు నవీన్ నాయక్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు ముత్యాల రాజు, మండల కార్యదర్శులు అనిల్ రెడ్డి, కిశోర్. మండల ఉపాధ్యక్షుడు ఉదయ్, ప్రధాన కార్యదర్శి వంశీ నాయక్, వార్డు మెంబర్ పిల్లి రాజు, నాయకులు రాజు, శ్రీశైలం, శ్రీరామ్, జవహర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నేర నియంత్రణకు.. ప్రత్యేక దృష్టి సారించాలి

### డయల్ 100కు వచ్చే కాల్స్‌పై స్పందించి బాధితులకు త్వరితగతిన అందించాలి

### ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్లగొండ ప్రతినిధి, మార్చి 11 (నినాదం):** జిల్లాలో నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించి వాటిని సమర్థవంతంగా అణచివేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు అదికారులకు శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న నేరాల పరిస్థితి, పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు పురోగతి, కోర్టుల ద్వారా నేరస్తులకు శిక్షలు పడేలా చేపడుతున్న చర్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా డైల్ 100 కు వచ్చే కాల్స్‌పై వెంటనే స్పందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల విశ్వాసం పెంపొందేలా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పోలీసు సేవలు అందించాలని తెలిపారు. జిల్లాలో దొంగతనాల నివారణకు పగలు, రాత్రి పెట్రోలింగ్‌ను మరింత అప్రమత్తంగా నిర్వహించాలని, రౌడీ షీటర్లు, అనుమానితులు, పాత నేరస్థులపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, లోన్ యాప్ మోసాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. అక్రమ గంజాయి రవాణా, జూదం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, అక్రమ ఇసుక రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, డీసీఆర్‌బీ డీఎస్పీ రవి, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, సీఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


# స్వయం సహాయక, ఇందిరమ్మ గృహాలకు రుణాలు అందించాలి

## కలెక్టర్ చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి, మార్చి 11 (నినాదం):** జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా రైతులకు పంట రుణాలతోపాటు, స్వయం సహాయక మహిళ సంఘాలకు ,ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు రుణ పంపిణీలో చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ అన్నారు. బుధవారం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సమావేశ మందిరంలో నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇస్తున్నప్పటికీ లబ్ధిదారు ముందుగా బేస్మెంట్ వరకు నిర్మించుకోవలసి ఉన్నందున, లబ్ధిదారులు పేదవారైనందున బేస్మెంట్ వరకు నిర్మించుకునేందుకు తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చే అవకాశాన్ని పరిశీలించాలని అన్నారు. డిసిసి బ్యాంక్ మేనేజర్లు చొరవ చూపించాలని కోరారు. ఇందిర మహిళ శక్తి కార్యక్రమం కింద జిల్లాలోని స్వయం సహాయక మహిళా సంఘాలు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని, ఇందులో భాగంగా వారికి తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చినట్లయితే ఎక్కువమంది గ్రూప్ సభ్యులు రుణ సౌకర్యం పొంది లాభపడేందుకు అవకాశం ఉందని, ఈ దిశగా చర్యలు తీసుకోవాలని, అంతేకాక జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా ఇచ్చే రుణాలపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. రబీ దాన్యం కొనుగోలు ప్రారంభమవుతున్న దృష్ట్యా పిఎసిఎస్ ల ద్వారా నిర్వహించే ధాన్యం కొనుగోలుకు సంబంధిత సొసైటీలు ముందే ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోలుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. నల్గొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో శంకర్రావు మాట్లాడుతూ 1917 లో ప్రారంభమైన నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు 108 సొసైటీలతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నదని, 1000 కోట్ల అభివృద్ధిని సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన డిపాజిట్లు, రుణాలు, రైతులకు, గృహ నిర్మాణానికి, విద్యార్ణాలు, వ్యక్తిగత రుణాలు, తదితర రంగాలలో ఇచ్చిన రుణాలు, తదితర అంశాలను వివరించారు. జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, యాదాద్రి, భువనగిరి జిల్లా, సూర్యాపేట డిసిఓలు రమణ, ప్రవీణ్, డిసిసి బ్యాంకు డిడిఎం తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా తుమ్మ శోభన్



**కమలాపూర్, మార్చి 11 (నినాదం):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా మండల కేంద్రానికి చెందిన తుమ్మ శోభన్ బాబు ను నియామకం చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు డా సీమ శ్రీనివాస్ నియామక పత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా తుమ్మ శోభన్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారుల కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేరే వరకు ఉద్యమకారులతో కలిసి పోరాటం కొనసాగిస్తానన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు 250 గజాల ఇల్లు స్థలం, ఆ స్థలంలో ఇల్లు నిర్మించుకునేందుకు సుమారు రూ.10 లక్షల వరకు ఆర్థిక సహాయం, 25 వేల పింఛన్ అందించాలన్న హామీల అమలుకు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో కేసుల ఉపసంహరణ, ఆరోగ్య కార్డులు ,సంక్షేమ పథకాలలో ప్రాధాన్యం కల్పించాలన్న అంశాలపై కూడా పోరాటం చేస్తానన్నారు. ఉద్యమంలో పాల్గొన్న వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న హామీల అమలు కోసం కూడా కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులను ఐక్యం చేసి వారి హక్కుల సాధనతో పాటు తెలంగాణ పునర్నిర్మాణం కోసం పనిచేస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాస్‌కు నా నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులు మోకిడే ప్రసాద్, మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు మౌటం సంపత్, జిల్లా ఉద్యమ నాయకులు, మండలంలోని ఉద్యమకారులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# 28న జాతీయ లోక్ అదాలత్...

## న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాజ్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అన్ని కోర్టు ప్రాంగణాల్లో ఈ నెల 28న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఏ. నాగరాజ్ తెలిపారు. బుధవారం న్యాయవాదులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజి మార్గాన్ని ఎంచుకొని వివాద రహిత జీవితాలను గడిపేలా కక్షిదారులను ప్రోత్సహించాలని సూచించారు. కేసుల్లో రాజీపడితే ఇరువర్గాలకు మంచిదని అన్నారు. పెద్ద ఎత్తున కేసులు పరిష్కారానికి కృషి చేయాలని న్యాయవాదులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పుప్పాల శ్రీనివాస్, అదనపు పి.పి. ఎం డి రఫీక్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే.అక్షయ, న్యాయవాదులు పి. బిక్షపతి, రావుల రమేష్, సుభాష్, ఎల్.విష్ణు, మొయినుద్దీన్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# నీటి సరఫరా వ్యవస్థలో ప్లంబర్ల పాత్ర కీలకం

## సి. ఈ. లలిత, ఎస్. ఈ .వెంకటరమణ



**అమరచింత, మార్చి 11, (నినాదం):** మిషన్ భగీరథ ద్వారా ప్లంబర్లు ప్రతి ఇంటికి నీటిని అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని లలిత ఎస్.ఈ. లలిత ఈ.ఈ.వెంకటరమణ అన్నారు. అంతర్జాతీయ ప్లంబర్ దినోత్సవం సందర్భంగా బుధవారం బాలకృష్ణపూర్ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్, సత్తన్న, ఎంపీడీవో శ్రీపాద, మిషన్ భగీరథ ఆధ్వర్యంలో ప్లంబర్లకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సి.ఈ. ఎస్. ఈ. ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు నీటిని అందించడంలో లైన్మెన్లు ఎంతో శ్రమిస్తుంటారని వారందరికీ అంతర్జాతీయ ప్లంబర్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో లైన్మెన్లు పనిచేయాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో శ్రీపాద మాట్లాడుతూ మిషన్ భగీరథ ఏర్పడిన తర్వాత ప్రతి కుటుంబానికి 50 వేల రూపాయల మెడికల్ బిల్ తగ్గిందని గుర్తు చేశారు. అనంతరం ఈ ఈ అంజి పాషా డి ఈలు జైపాల్ రెడ్డి, విజయకుమార్ మాట్లాడుతూ మిషన్ భగీరథలో పనిచేస్తున్న లైన్మెన్ సేవలను మరువలేమని అన్నారు. అనంతరం సర్పంచ్ సత్తన్న మాట్లాడుతూ తమ మండలంలో లైన్మెన్లు పనిచేయడం వల్ల ప్రతి గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా ప్రతి ఇంటికి మంచినీరు అందుతుందన్నారు. అనంతరం ఉమ్మడి అమరచింత ఆత్మకూరు మండలాల్లో పనిచేస్తున్న మిషన్ భగీరథ ప్లంబర్లు లైన్మెన్ లకు అధికారులు శాలువా పూలమాలలతో సన్మానించి మెమెంటోను అందజేశారు.

# పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి



**మిర్యాలగూడ, మార్చి 11(నినాదం ):** పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని రైతు వేదిక నందు మిర్యాలగూడ డివిజన్ లోని పదవ తరగతి పరీక్ష నిర్వహణ కోసం నియామకమైన ఇన్విజిలేటర్ అందరికీ పరీక్ష నిర్వహణ కొరకు వారికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగేటట్లు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రంలో సెల్ ఫోన్ తో పాటు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవు. కావున చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, మరియు ఇన్విజిలేటర్స్ పరీక్ష నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా బాధ్యత వహించాలని పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. విద్యార్థులు ఒక పరీక్ష అయిపోయిన తర్వాత మరో పరీక్ష కోసం పాఠశాలకు వెళ్లి సంసిద్ధులు అయ్యేటట్లు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోని అత్యుత్తమ ఫలితాల సాధన కొరకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్ అధికారి యూసుఫ్,డి సి ఈ బి సెక్రటరీ కొమ్ము శ్రీనివాస్, మండల విద్యాధికారులు ధీరావత్ ధర్మానాయక్, లక్ష్మణ్ నాయక్, రవి నాయక్, వెంకన్న, వరలక్ష్మి, ఉపాధ్యాయులు కొర్ర కృష్ణ కాంత్ నాయక్, తావుర్య, తిరుపతి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, సాజిద్ అలీ, దస్తగిరి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో నాణ్యమైన పంటలు

## శాస్త్రవేత్త డాక్టర్ రాజేంద్ర కుమార్



**వనపర్తి ప్రతినిధి, మార్చి 11 (నినాదం):** ప్రకృతి వ్యవసాయంతో నాణ్యమైన పంటలు పండించుకోవచ్చని కెవికె మదనాపురం శాస్త్రవేత్త డాక్టర్ రాజేంద్ర కుమార్ రైతులను కోరారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయం, నూనె గింజ పంటల సాగు, నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ ఒక ఆవుతో 30 ఎకరాల వరకు పంటలు పండించే అవకాశం ఉందని పేర్కొన్నారు. గ్రామంలో లభించే పదార్థాలు బీజామృతం, జీవామృతం, ఆకుల కషాయం, నీమాస్త్రం, అగ్ని అస్త్రం, బ్రహ్మాస్త్రం, పుల్లటి మజ్జిగ వంటి కషాయాలను, మిశ్రమలతో నాణ్యమైన వేరుశనగ, కాయగూరలు, పండ్ల తోటలను సాగు చేయవచ్చని ఆయన వివరించారు. వనపర్తి మండల వ్యవసాయాధికారి కుర్మయ్య నానో యూరియా, డి.ఏ.పి వాడడం వలన పంట ఖర్చు తగ్గించవచ్చని రైతులకు సూచించారు. వనపర్తి ఏ.డి.ఏ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వరి పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్, వేరుశనగ పంటలు పండించుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గంలోని రైతులు పాల్గొన్నారు.

# టీపీసీ మెంబర్ అడ్వకేట్ పసుల నీరజ్‌కు అభినందనలు



**అమరచింత, మార్చి 11, (నినాదం):** టెలికం టెలికం అడ్వైజరీ బోర్డ్ మెంబర్‌గా ఇటీవల ఎన్నికైన సీనియర్ అడ్వకేట్ పసుల నీరజ్ ను చైర్మన్ ఆఫ్ సోషల్ తెలంగాణ జస్టిస్ బిజెపి రాష్ట్ర నేత కాట్రగడ్డ విజయ్ అభినందించారు. బుధవారం హైదరాబాదులోని తన నివాసంలో రాష్ట్ర నాయకులు కాట్రగడ్డ విజయ్ పసుల నీరజ్ అడ్వకేట్ టెలికం అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్ నీరజ్ కలిశారు. ఈ సందర్భంగా టిపిసి సభ్యులు గా నియమితులైనందుకు నీరజ్ అభినందించారు, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి ని పటిష్ఠం చేయాలని మక్తల్, నారాయణపేట నియోజకవర్గాలలో వచ్చే. అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను ఎమ్మెల్యేలుగా గెలిపించాలని కోరారు, నారాయణపేట, ఆత్మకూరు, అమరచింత, మక్తల్ లో మున్సిపల్ ఎన్నికలలో గెలిచిన కౌన్సిలర్ లను ఈ సందర్భంగా నీరజ్ కాట్రగడ్డ విజయ్ కి గుర్తుచేశారు.

# ఏఐఎఫ్‌బి జిల్లా కన్వీనర్‌గా లక్కిరెడ్డి నరసింహారెడ్డి




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్‌గా లక్కిరెడ్డి నరసింహారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ వైస్ ప్రెసిడెంట్ అంబటి జోజి రెడ్డి సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీ బలోపేతం కోసం రాష్ట్ర కమిటీ తీసుకున్న నిర్ణయం మేరకు, తక్షణమే అమలులోకి వచ్చేలా ఈ నియామకం జరిగినట్లు పార్టీ ప్రకటించింది. నరసింహారెడ్డి గత కొంతకాలంగా పార్టీ పట్ల చూపిస్తున్న నిబద్ధత, క్రమశిక్షణను గుర్తించి ఈ బాధ్యతలను అప్పగించినట్లు పేర్కొన్నారు. జిల్లా కన్వీనర్‌గా నరసింహారెడ్డి జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేయడంతో పాటు, మండల, పట్టణ గ్రామ స్థాయి కమిటీల ఏర్పాటును పర్యవేక్షిస్తారని, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలకు అనుగుణంగా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, సభ్యత్వ నమోదును వేగవంతం చేయడం రాబోయే ఎన్నికల దృష్ట్యా పార్టీని సన్నద్ధం చేయడం ఆయన ప్రధాన బాధ్యతలని వెల్లడించారు. నరసింహారెడ్డి నియామకం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. నేతాజీ ఆశయాల సాధన కోసం, జిల్లాలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం నరసింహ రెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత సమర్థవంతంగా పని చేస్తుందని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కమిటీ ఆశాభావం వ్యక్తం చేసింది. కాగా ?లక్కి రెడ్డి నర్సింహారెడ్డి గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ లో పార్టీలో కొనసాగుతున్నారు. తన వ్యక్తిగత కారణాల వల్ల తెలంగాణ సాధించిన బీఆర్ఎస్ పార్టీని వీడుతూ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వరుసగా నాలుగు సార్లు ప్రత్యక్ష ఎన్నికలలో మండల ప్రజలకు ముఖ్యంగా నర్సింగాపూర్, గుండికామరం, నల్లకుంట మీనాజిపేట, రేగులగూడెం, పాతరేగులగూడెం, పోచంపల్లి, స్థంభంపల్లి సింగారం ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు.

# వ్యాపార సముదాయాల్లో సీసీఎస్ పోలీసుల తనిఖీలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వివిధ ఆటోమొబైల్ షాపులు, పంక్చర్ సెంటర్లు, బుక్ స్టాల్స్‌లలో సీసీఎస్ పోలీస్ బృందం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాల లోపు పిల్లలకు పాలీ గ్రిప్ ట్యూబ్ వంటి పదార్థాలను విక్రయించరాదని దుకాణదారులకు సూచించారు. పాలీ గ్రిప్ ట్యూబ్‌ను పంచర్ అతికే సొల్యూషన్ ను కూడా కొందరు మత్తు పదార్థంగా వినియోగిస్తున్న నేపథ్యంలో చిన్నపిల్లలకు విక్రయించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. అధిక మోతాదులో ఇలాంటి పదార్థాలను వినియోగించడం వల్ల పిల్లల ఆరోగ్యానికి తీవ్ర హానికరం అవుతుందని వివరించి దుకాణదారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. చిన్నపిల్లలు కొనుగోలు చేయడానికి వచ్చినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి 18 సంవత్సరాల లోపు పిల్లలకు ఇలాంటి పదార్థాలను విక్రయించినట్లయితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రజల సంరక్షణే నా ధ్యేయం

## మనిగిల్ల సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి, మార్చి 11 (నినాదం) :** ప్రజల ఆరోగ్యం, సంరక్షణే నా ధ్యేయమని సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పెద్దమందడి మండలం మనిగిల్ల గ్రామంలో మన గ్రామం, మన అభివృద్ధి అనే నినాదంతో సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్ బుధవారం గ్రామంలోని ఓ హెచ్ ఆర్ వాటర్ ట్యాంకులను జుర్రు శివ, శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాటర్ ట్యాంకులను శుభ్రం చేయకపోవడం వల్ల నీళ్లు కలుషితమై అంటువ్యాధులు, దురద, అలర్జీ, వంటి అనేక రకాలైన రోగాలు వచ్చి ప్రజలు అనారోగ్యం బారిన పడుతుంటారని చెప్పారు. అటువంటి సమస్య గ్రామంలోని ప్రజలకు రాకూడదనే ఉద్దేశంతో ట్యాంకులను శుభ్రం చేయడం జరిగిందని చెప్పారు. నీళ్ల ట్యాంకుల్లో బ్లీచింగ్ పౌడర్ తో క్లోరినేషన్ చేసి శుభ్రం చేశారు. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని స్వయంగా సర్పంచి ఈ కార్యక్రమాన్ని చేపట్టడంతో గ్రామస్తులు ఆయనను అభినందిస్తున్నారు

# కౌన్సిలర్లు సర్పంచుల శిక్షణకు.. పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ ఆదేశం





**వనపర్తి ప్రతినిధి, మార్చి 11 (నినాదం):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 12న నిర్వహించబోయే సర్పంచులు, కౌన్సిలర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్. భీమ్య నాయక్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు, సర్పంచులు గురువారం స్థానిక కళ్యాణ సాయి గార్డెన్ లో నిర్వహించనున్న ఒకరోజు శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి రమేష్, జడ్పీ సిఈఓ యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిపిఓ రఘునాథ్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ రమేష్ రెడ్డి లతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల చైర్ పర్సన్ లు, వైస్ చైర్ పర్సన్ లు, కౌన్సిలర్లు, సర్పంచులు గురువారం నిర్వహించే ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి హాజరవుతారని, వారికి శిక్షణతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. వచ్చిన ప్రజా ప్రతినిధులకు మంత్రులు, శాసన సభ్యులు, జిల్లా అధికారులు అవగాహన కల్పిస్తారని, ఈ కార్యక్రమానికి వచ్చే ప్రజా ప్రతినిధులకు ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేదిక, తాగునీరు, మధ్యాహ్న భోజనం, ఎల్. ఈ.డి స్క్రీన్, ఫోటో ఎక్సిబిషన్ ఏర్పాటు వంటి చర్యలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని

# బాధ్యతగా కొనసాగించాలి






### జిల్లా కలెక్టర్ అభిలాష అభిలాష

**నిర్మల్ ప్రతినిధి, మార్చి 11.(నినాదం):**

బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, లక్ష్మణ చందా మండలం పొట్టపల్లి (కె) గ్రామంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. స్థానికులతో కలిసి చీపురుతో పరిసరాలు శుభ్రం చేశారు. కొడవలితో పిచ్చి మొక్కలను తొలగించారు. ప్రతిరోజు బాధ్యతగా ప్రజలంతా తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం గ్రామస్తులతో కలెక్టర్ మాట్లాడుతూ, 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాలలో గ్రామస్తులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాధులు రాకుండా ఉంటాయని తెలిపారు. అర్హత ఉన్న మహిళలందరూ మహిళా సంఘాల్లో చేరి, తద్వారా లభించే రుణాల వల్ల ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా, గ్రామస్తులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళా సంఘాల సభ్యులకు వివిధ వస్తువుల తయారీలో శిక్షణను ఇప్పించి, మార్కెటింగ్ చేసుకునే విధంగా ప్రోత్సహిస్తామని అన్నారు. గ్రామస్తులు ఎవరూ కూడా తమ పిల్లలకు నిర్ణిత వయసు దాటనిదే వివాహాలు చేయరాదని సూచించారు. ఆ తర్వాత, నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. ప్రతిరోజు సమయం ప్రకారం మొక్కలకు నీటిని అందిస్తూ, మొక్కలను సరిగ్గా పెంచాలని పేర్కొన్నారు. మొక్కల పెంపకం కు సంబంధించి రిజిస్టర్ పరిశీలించారు. సమీపంలోనే గల మండల ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి, రోజు పాఠశాలకు రావాలని చెప్పారు. బోర్డుపై రాసిన అక్షరాలను వారితో చదివిపించారు. పిల్లలకు ప్రతిరోజు మెనూ ప్రకారం మంచి ఆహారాన్ని అందించాలన్నారు. చిన్నారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. పాఠశాల మరమ్మత్తుల విషయమై ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాస్, డీఈఓ భోజన్న, జెడ్పి సిఈఓ శంకర్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో రాధా రాథోడ్, గ్రామ సర్పంచ్ ముఖేష్, పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, ఇతర అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## 166 సీనియర్ సిటిజన్ కేసుల పరిష్కారం

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**వయో వృద్ధులు తమ ఫిర్యాదులను ముందుగా ఆర్.డీ.ఓ,వద్ద నమోదు చేయాలి**

**సీనియర్ సిటిజన్ కేసుల పరిష్కారం పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి రూరల్, మార్చి 11(నినాదం)**

జిల్లాలో సీనియర్ సిటిజన్‌ల నుండి వచ్చిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరిస్తున్నామని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని వయో వృద్ధుల నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత రెవెన్యూ ట్రిబ్యునల్‌ల ద్వారా పరిశీలించి పరిష్కరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి ఆర్.డి.ఓ, కార్యాలయంలో 130 కేసులు నమోదు కాగా వాటిలో 121 కేసులు పరిష్కరించగా 9 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, మంథని ఆర్.డి.ఓ, కార్యాలయంలో 28 కేసులు నమోదు కాగా వాటిలో 26 కేసులు పరిష్కరించగా 2 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు,అలాగే అప్పీలేట్ కేసులు 19 నమోదు కాగా అన్ని 19 కేసులు పూర్తిగా పరిష్కరించబడినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విధంగా జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 166 కేసులకు పరిష్కారం చూపినట్లు పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టం ప్రకారం వృద్ధుల ఫిర్యాదులను ట్రిబ్యునల్‌లో క్షుణ్ణంగా విచారించి, తల్లిదండ్రుల పోషణ బాధ్యత పూర్తిగా వారి పిల్లలదేనని స్పష్టం చేస్తూ అవసరమైన ఆదేశాలు జారీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలను పాటించని పక్షంలో చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ రోజు కొట్టె రాజయ్య,తండ్రి రాయమల్లు వ,96 ఇచ్చిన ఫిర్యాదు మేరకు తనకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నప్పటికీ ప్రస్తుతం ఎవరూ తనను పట్టించుకోవడం లేదని తెలియజేశారు.ఈ విషయమై జిల్లా కలెక్టర్ గారు కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. రాజయ్య పేరుపై ఉన్న భూమిని వారికే అమ్ముకునే హక్కు ఉందని,ఆ భూమి ద్వారా వచ్చే డబ్బును రాజయ్య పేరుపై బ్యాంకులో జమ చేసి భద్రపరచాలని ఆదేశించారు.అలాగే తల్లిదండ్రుల పోషణ మరియు సంరక్షణ పూర్తి బాధ్యత కుమారులదేనని,ఈ నిబంధనలను ఉల్లంఘించినట్లయితే చట్టరీత్యా శిక్షలు తప్పవని కుటుంబ సభ్యులకు హెచ్చరించారు. వయో వృద్ధులు తమ పిల్లలు సరైన విధంగా చూసుకోవడం లేదనే ఫిర్యాదులను ముందుగా సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్.డీ.ఓ,వద్ద నమోదు చేయాలని, అక్కడ సమస్య పరిష్కారం కాని పక్షంలో జిల్లా కలెక్టర్ వద్ద ఫిర్యాదు చేయాలని కలెక్టర్ సూచించారు. నేరుగా జిల్లా కలెక్టర్ వద్ద ఫిర్యాదు నమోదు చేయకుండా ఈ విషయాన్ని వయో వృద్ధులు గమనించాలని తెలిపారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే పటేల్‌కు అంగన్వాడి టీచర్ల వినతి



**నిర్మల్ ప్రతినిధి, ( భైంసా) మార్చి 11 (నినాదం):**

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్ వాడి ఉపాధ్యాయులు బుధవారం ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ కు వినతి పత్రాన్ని అందించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్ వాడి టీచర్ల కు మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు నెరవేర్చేలా చూడాలని కోరారు. తమకు బి. ఎల్. వో. డ్యూటీ లు వేయకుండా చూడాలన్నారు. బి. ఎల్. వో డ్యూటీ లు వేయడం మూలంగా వృత్తి పరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అదే విధంగా పలు సమస్యలు తెలియజేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అంగన్వాడీ టీచర్ల సమస్యల ను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమం లో టీచర్లు డి. అనసూయ, ఎ. సంధ్యారాణి, ఎన్. సంతోషి, జి. సంధ్య తదితరులు పాల్గొన్నారు..

## మంథని వాసికి అరుదైన గౌరవం

**డాక్టర్ ప్రియాంకకు ఘనంగా సన్మానం**

**మంథని టౌన్ మార్చి 11 (నినాదం)**




అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మంథని కి చెందిన డాక్టర్ రామడుగు ప్రియాంక ను బుధవారం ఘనంగా సన్మానించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. చర్మ వ్యాధి నిపుణురాలుగా మంచి గుర్తింపు పొందిన ప్రియాంకను ఉత్తమ వైద్యురాలుగా గుర్తించి ఈ ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రియాంక తండ్రి రిటైర్డ్ ప్రభుత్వ ప్రధాన ఉపాధ్యాయులుగా మంచి పేరు తెచ్చుకున్నారు. స్థానిక మార్గదర్శి పాఠశాలలో చురుకైనా విద్యార్థినిగా ప్రియాంక మంచి మార్కులతో ఉత్తీర్ణురాలై మెడిసిన్ లో సీటు సంపాదించారు. అనంతరం వైద్య వృత్తిలో స్థిరపడి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ప్రియాంకకు ఉత్తమ వైద్యులుగా అవార్డు రావడంపై స్థానికంగా ప్రశంసలు వ్యక్తం అవుతున్నాయి.

## శభాష్.. ఎస్ఆర్పీ 1 గని




**మంచిర్యాల, మార్చి 11(నినాదం):**

నిర్దేశించిన వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని శ్రీరాంపూర్ ఏరియా ఎస్ ఆర్పీ 1 గని 22 రోజులు ముందుగానే లక్ష్యాన్ని సాధించాయి. బుదవారం గనిపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి శ్రీరాంపూర్ ఏరియా జీఎం శ్రీ శ్రీనివాస్ గారు ముఖ్య అతిథిగా హాజరై గని అధికారులు , ఉద్యోగులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం సింగరేణిలోనే శ్రీరాంపూర్ ఏరియా లో ఫిబ్రవరి 19 నాటికే 40 రోజుల ముందుగానే వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించి ఆర్కే న్యూటెక్ గని సింగరేణి వ్యాప్తంగా అన్ని ఉపరితల, భూగర్భగనుల్లో ముందు వరుసలో నిలిచిందని పేర్కొన్నారు. అదే బాటలో శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన మరో భూగర్భగని ఎస్ఆర్పి 1 గని సైతం రికార్డు సృష్టించిందని పేర్కొన్నారు. ఆర్థిక సంవత్సరం ముగింపుకు 22 రోజుల ముందే ఉత్పత్తి అధిగమించిందని పేర్కొన్నారు.రక్షణతో కూడిన ముందస్తు ఉత్పత్తి కి కృషిచేసిన గని అధికారులు, ఉద్యోగులను అభినందించారు. ఇదే స్పూర్తితో రానున్న రోజుల్లో గని జీవితకాలం పెంపుతో పాటు రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి సమిష్టిగా కృషిచేయాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి ద్వారానే మార్కెట్లో నిలదొక్కుకోగలమని అందుకు ఉద్యోగులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.ఈసందర్భంగా ఉత్పత్తి లక్ష్యసాధనలో బెస్ట్ పర్ఫామెన్స్ కనబరిచిన ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు . ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం అసిస్టెంట్ బ్రాంచి కార్యదర్శి మోతుకూరి కొమురయ్య, ఎస్ఆర్పీ గ్రూప్ ఏజెంట్ రవికుమార్, గని మేనేజర్ ఆత్మారాం సహాని, రక్షణ అధికారి గోవిందచంద్ర ముర్ము, సంక్షేమ అధికారి అరుణ్ తేజ, పిట్ కార్యదర్శి దాడి రాజయ్య, అధికారులు, సూపర్ వైజర్లు, మైనింగ్ స్టాఫ్ , పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## రామాయణం పోటీ పరీక్షల

# విజేతలకు బహుమతులు ప్రదానం



**మంథని టౌన్ మార్చి 11 (నినాదం)**

విశ్వ హిందూపరిషత్ మంథని ప్రకండ ఆధ్వర్యంలో శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో బుధవారం రామాయణం పోటీ పరీక్షలు నిర్వహించి గెలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. విశ్వహిందూపరిషత్ మంథని ప్రకండ బాధ్యులు రావుల సతీష్ మాట్లాడుతూ సోమవారం 5 పాఠశాలల నుండి మొత్తం 350 మంది విద్యార్థులకు రామాయణం పోటీలకు పరీక్షలు నిర్వహించి ప్రతి పాఠశాల నుండి 3 విభాగాలుగా విభజించి 55 మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి పోటీ పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశామన్నారు. మొదటి విభాగం నుండి (8,9,10) వ తరగతిలో మొదటి బహుమతి దుద్దిళ్ళ హాసిని (కాకతీయ హై స్కూల్), రెండవ బహుమతి నామిని సహర్షిణి (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల.మంథని), మూడవ బహుమతి కుడుదుల హాసిని (కృష్ణవేణి టాలెంట్ స్కూల్) రెండవవిభాగం (6,7) తరగతిలో మొదటి బహుమతి గీట్ల శ్రీనిత్య రెడ్డి (కాకతీయ హైస్కూల్), రెండవ బహుమతి కన్ ధునూరి సాయి సాన్విత (కాకతీయ హైస్కూల్), మూడవ బహుమతి ఓల్లాల సాయి (అలోక్ పబ్లిక్ స్కూల్) అలాగే 3వ



విభాగం (3.4.5.) తరగతిలో. మొదటి బహుమతి గీట్ల శ్రీవిద్య (కాకతీయ హైస్కూల్,) రెండవ బహుమతి మేకల వైష్ణవి (అలోక్ పబ్లిక్ స్కూల్), మూడవ బహుమతి మిరాల సోనిత్ (కృష్ణవేణి) కు చెందిన విద్యార్థులకు బహుమతుల అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా, మంథని ప్రకండ బాధ్యులు రావుల సతీష్, ప్రధాన కార్యదర్శి, వడ్ల కొండ శ్రావణ్, సత్సంగ ప్రముక కొమురవెల్లి హరీష్ గుప్తా, సహా కార్యదర్శి గుండా శ్రీనివాస్, ధర్మాజగరణ ప్రముక కనుకుంట్ల స్వామి, ఉపాధ్యక్షులు మేడగోని రాజమౌళి గౌడ్, ,ప్రచార ప్రముక తూర్పాటి రాము, శిశుమందిర్ కార్యదర్శి మాడిశెట్టి సురేందర్, కెక్కెర్ల అనీల్ కుమార్, మాతృశక్తి సంయోజక రావికంటి రేణుక, సహా సంయోజక్ కొత్త పుష్పలత, ఉపాధ్యాయులు గీట్ల భరత్ రెడ్డి, మాధవి, లావణ్య రమాదేవి, రాజమల్లు, ఓదెలు పాల్గొన్నారు.

## బ్యాంకు డిజిటల్ సేవలపై ప్రజలకు అవగాహన

**తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రివిజన్ మేనేజర్ బాల నాగు**




**సుల్తానాబాద్, మార్చి 11 (నినాదం):**

ఆర్బీఐ మార్గదర్శకాల మేరకు మార్చి 9 నుండి 15, వరకు నిర్వహిస్తున్న డిజిటల్ సేవలపై బ్యాం కు అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. బుధవారం మండలం లోని సుద్దాల గ్రామంలో పే మెంట్ అవేర్ నెస్ వీక్ సందర్భంగా తెలంగాణ గ్రా మీణ బ్యాంక్ డిజిటల్ పేమెంట్ అవగాహన కార్య క్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడు తూ, సైబర్ మోసాలు, ఓటీపి లను ఎవరికీ పంచు కోకూడదని, తమ సెల్ ఫోన్లకు వచ్చిన తెలియని లింకులను ఓపెన్ చేయకూడదని బ్యాంకుల్లో ఆర్ ఈ కే వై సీ యొక్క ప్రాముఖ్యత పై ప్రజలకు అవ గాహన కల్పించారు. ప్రజలు ఎవరిని నమ్మి తమ బ్యాంకుకు సంబంధించిన ఏలాంటి సమాచారాన్ని ఇవ్వవద్దని ఎవరికి ఏమైనా సందేహాలు ఉంటే స్వయంగా బ్యాంకుకు వచ్చి సంప్రదించి తమ అ నుమానాలను నివృత్తి చేసుకోవాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీ ణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ బాలనాగు, చీఫ్ మే నేజర్ విజయ్ సింగ్, బ్రాంచ్ మేనేజర్ పి. అశోక్ కుమార్, సుద్దాల ఉపసర్పంచ్ వెంకటేష్ లతోపా టు బ్యాంకు ఖాతాదారులు పలువురు పాల్గొన్నా రు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**మంచిర్యాల, మార్చి 11 (నినాదం):**

రెండు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలని తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల (ఆశ) సంఘం (బి ఆర్ టి యు అనుబంధం) జిల్లా అధ్యక్షురాలు ఆకుల వాణి డిమాండ్ చేశారు. బుధవారం నస్పూర్ పీ హెచ్ సీ మెడికల్ ఆఫీసర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేతనాలు ఇచ్చేవరకు విధులు బహిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో లో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆశ కార్యకర్తలకు నెలకు రూ.18 వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతినెల 1 వ తేదీన ప్రభుత్వం వేతనాలు ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు సంధ్యారాణి, పద్మ తదితరులు పాల్గొన్నారు





## మహంకాళీ జాతరకు రండి

**మంచిర్యాల, మార్చి 11(నినాదం):**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బన మండలం ఇందిరా నగర్ గ్రామంలో వెలసిన శ్రీ కనక దుర్గాదేవి స్వయంభూ శ్రీ మహంకాళీ దేవస్థానంలో ఏప్రిల్ 3న నిర్వహించే మహంకాళీ జాతరకు విచ్చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ని ఆలయ ప్రధాన అర్చకులు దేవర వినోద్ స్వామి కలిసి ఆహ్వానించారు. మహంకాళి ఆలయంలో చైత్ర పౌర్ణమి అమ్మవారి పుట్టినరోజు సందర్భం గా జాతర మహోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు మోడెమ్ తిరుపతి గౌడ్, కమిటీ సభ్యులు బింగి ప్రవీణ్, బీర్కూరి ప్రవీణ్ పాల్గొన్నారు.





## అల్ఫోర్స్‌లో అలరించిన వీడ్కోలు వేడుక

**ప్రతిభ తోనే ప్రత్యేక గుర్తింపు....**

**అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**

**సుల్తానాబాద్ మార్చి 11 (నినాదం):**

ఏ రంగంలోనైనా ప్రతిభతోనే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నా రు. సుల్తానాబాద్ లోని అల్ఫోర్స్ పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థు లకు హలో పేరిట నిర్వహించిన వీడ్కోలు వేడుక అలరించింది. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశి క్షణతో మెలిగి పరీక్షలను అద్భుతంగా రాసి ఉత్త మ మైన ఫలితాలను తీసుకురావాల్సిందిగా కోరారు. గత సంవత్సరం సాధించినటువంటి 589 మార్కులను గుర్తుచేస్తూ ఈ సంవత్సరం కూడా ఆ మార్కులను అధిగమించి 590 పైగా సాధించి రాష్ట్రంలో అత్యుత్తమ ర్యాంక్ సాధించాలని విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. అదేవిధంగా విద్యార్థులు భవిష్యత్తులో మంచి క్రమశిక్షణతో అత్యుత్తమ విద్యను అభ్యసించి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఈ సందర్భంగా ఆశీర్వదించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి సాంస్కృత కార్యక్రమాలు అల్లరించాయి. ఈ కా ర్యక్రమంలో భాగంగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి, పదవ తరగతికి బోధించినటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను జ్ఞాపకాలతో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్న అన్నదానం మిన్న

**మాజీ జెడ్పిటిసి ఐల రమేష్**

**సుల్తానాబాద్, మార్చి 11 (నినాదం);**



అన్ని దానాల కంటే అన్న దానం ఎంతో గొప్పదని మండల మాజీ జడ్పిటిసి,ఎంపీపీ,సర్పంచ్ అయి ల రమేష్ అన్నారు. సుల్తానాబాద్ మండల కేంద్రా నికి చెందిన కందుకూరి పద్మ ప్రకాశ్ రావు (పెద్దన్న ) కుమారుడు కందుకూరి సాయినిఖిల్-అఖిల 3వ వివాహ వార్షికోత్సవమును పురస్కరిం చుకొని బుధవారం స్థానిక మానసిక వికలాంగుల కేంద్రంలోని అన్నదానం, పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జానీ మియా అనే వికలాంగుడికి వాకర్ ను పంపిణీ చేశారు. అనంతరం అయిల ర మేష్ మాట్లాడుతూ, పుట్టినరోజులు, వివాహ వార్షి కోత్సవాల సందర్భంగా హంగులు, ఆర్భాటాలకు పోకుండా పేదలకు, మానసిక వికలాంగులకు అ న్నదానం చేయడం అభినందనీయమన్నారు. ఇ లాంటి సేవాభావాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకో వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కందు కూరి ప్రకాష్ రావు (పెద్దన్న), స్పోర్ట్స్ క్లబ్ అధ్య క్షులు ముస్త్యాల రవీందర్, అమిరిశెట్టి తిరుపతి, కుమార్ కిషోర్, యేల్ల రాజు, నోముల శ్రీనివాస్ రెడ్డి, పేగడ పరుశురాములు, పూసాల రామకృష్ణ, ఎర్రోజు వేణు, యువ సంకల్ప ఫౌండేషన్ అధ్య క్షుడు తుమ్మ రాజ్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేసిన పోలీసులు

**చెన్నూర్ మార్చి 11(నినాదం)**

మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పదవ తరగతి పరీక్షలు వ్రాయబోతున్న చెన్నూరు పట్టణంలోని ప్రభుత్వ బాలుర మరియు బాలికల పాఠశాల విద్యార్థులు 130 మందికి చెన్నూర్ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, ఇతర సామాగ్రి పంపిణీ చేసిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి...డ్రగ్స్ రహిత తెలంగాణాలో భాగంగా పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీసులు... పరీక్షల్లో బాగా చదివి ఉన్నత మార్కులు సాధించాలని ప్రోత్సహిస్తూ ట్రాన్స్పరెంట్ పరీక్ష ప్యాడ్లు ఇతర సామాగ్రి పంపిణీ చేసిన మంత్రి, కలెక్టర్ మరియు పోలీస్ అధికారులు... విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా బాగా చదివి ఉన్నత మార్కులు సాధించాలని పిలుపునిచ్చిన మంత్రి వివేక్ వెంకటస్వామి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, పట్టణ సీఐ బన్సీలాల్, ఎస్సెలు, సుబ్బారావు శాం పటేల్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి





## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**గద్వాల బ్యూరో మార్చి 11( నినాదం)**

ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ప్రతి రోజు సమయానికి ఆసుపత్రికి హాజరవుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని వార్డులను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి, వారికి అందుతున్న వైద్య సేవలు, మందులు, ల్యాబ్ రిపోర్టులు, సర్జరీలు వంటివి వివరంగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్యులతో పాటు నర్సింగ్ సిబ్బంది, సెక్యూరిటీ, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇతర సిబ్బంది వంద శాతం హాజరు ఉండాలన్నారు. ప్రతి రోజు హాజరు వివరాలు తప్పనిసరిగా బయోమెట్రిక్ వ్యవస్థ ద్వారా నమోదు చేయాలని ఆదేశించారు. బయోమెట్రిక్ లో ఏమైనా టెక్నికల్ సమస్యలు ఉంటే రెండు రోజుల్లో పరిష్కరించాలన్నారు. ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న వారు కూడా తమ హాజరును బయోమెట్రిక్ ద్వారా నమోదు చేయాలన్నారు. కొన్ని వార్డులలో ఫ్యాన్లు పనిచేయడం లేదని గమనించి, వాటిని వెంటనే సరి చేయించి అన్ని ఫ్యాన్లు పని చేసేలా మరమ్మత్తులు చేయాలన్నారు. ఆసుపత్రిలో ఎక్కడా పేషెంట్లు నిలబడకుండ, వారికి సౌకర్యంగా, వేగంగా వైద్య సేవలు అందేలా టోకెన్ సిస్టమ్ అమలు చేయాలన్నారు. ఆసుపత్రి టాయిలెట్లు ప్రతి రెండు గంటలకు ఒకసారి శుభ్రం చేసి చార్ట్ లో రాయాలని, ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా, పిచ్చి మొక్కలు లేకుండా ఉంచాలని శానిటేషన్ అధికారులకు ఆదేశించారు. వేసవి నేపథ్యం లో రోగులకు త్రాగునీరు సమస్య లేకుండా చూసుకోవాలన్నారు. ఆసుపత్రిలో పలుచోట్ల ఫ్లోర్, పై కప్పు సంబంధించి ఉన్న లోపాలను సరిచేసేందుకు టీఎస్ఎంఐడీసీ సిబ్బంది రిపేర్ల వివరాలతో నివేదిక అందించి, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అసుపత్రిలో భోజనం అందిస్తున్న సిబ్బందితో మాట్లాడి పౌష్టికాహారం అందించాలన్నారు. ల్యాబ్, రేడియాలజీ మరియు డయాగ్నోస్టిక్ సెంటర్స్‌ను పరిశీలించి, ల్యాబ్ రిపోర్టులు, ఎమర్జెన్సీ టెస్టులు త్వరగా పూర్తి చేసి రోగులకు అందజేయాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు రోగులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవించుకోగా, కలెక్టర్ వెంటనే స్పందించి రోగులకు ఉన్న ఇబ్బందులను పరిష్కరించి వారికి మెరుగైన వైద్యం అందించేందుకు తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్ఎంఓ హేమలత, డాక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జన గణన విధులను పక్కాగా నిర్వహించాలి





## అడిషనల్ కలెక్టర్ పాండు

**సంగారెడ్డి బ్యూరో, మార్చి 11 ( నినాదం)**

జన గణన విధులను పక్కాగా నిర్వహించాలని, అప్పుడే ఆయా వర్గాల ప్రజలకు భవిష్యత్తులో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు, అమలు చేయాల్సిన సంక్షేమ పథకాలపై ప్రభుత్వం ఒక అవగాహనకు వచ్చి కార్యాచరణను అమలు చేసేందుకు ఆస్కారం ఉంటుందని అడిషనల్ కలెక్టర్ పాండు సూచించారు. సెన్సెస్ – 2027 ను పురస్కరించుకుని జనాభా లెక్కల సేకరణ ప్రక్రియలో భాగస్వాములు అయ్యే తహసిల్దార్లకు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలకు సంబంధిత శాఖల అధికారులకు బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ నెల 13వరకు మూడు రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగనుండగా, హైదరాబాద్ నుండి వచ్చిన మాస్టర్ ట్రైనర్ అవగాహన కల్పిస్తున్నారు. జనాభా గణన కోసం ఎలా సన్నద్ధం కావాలి, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, 2011 లో చివరిసారి జనాభా గణన జరిగిందని తెలిపారు. ప్రస్తుతం సాంకేతికతను వినియోగిస్తూ, డిజిటల్ విధానంలో జనాభా లెక్కల సేకరణ జరిపేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తొలి దశలో నివాస గృహాలతో పాటు అన్ని రకాల కట్టడాలు, కుటుంబ వివరాలను సేకరించడం జరుగుతుందని, రెండవ విడతలో వ్యక్తిగత వివరాలు సేకరించాల్సి ఉంటుందన్నారు. దేశంలోనే తొలిసారి పూర్తిగా డిజిటల్ విధానం ద్వారా జన గణన జరపాల్సి ఉంటుందన్నారు. సి ఎం ఎం ఎస్ పోర్టల్ లో వివరాలు సేకరించాలన్నారు. జన గణనలో ప్రతి ఒక్కరు భాగస్వాములై వాస్తవ వివరాలు వెల్లడించాలని సూచించారు. ఏ ఒక్కరి వివరాలు సైతం ఎక్కడ కూడా బయటికి వెల్లడి కావని, నేరుగా సర్వర్ లో నిక్షిప్తం అయ్యేలా సాంకేతికతను వినియోగిస్తున్నారని అన్నారు. ఈసారి సెల్ఫ్ డిక్లరేషన్ ఎంతో ముఖ్యమని, అధికారులు, ఎన్యుమరేటర్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. చార్జ్ లెవెల్ ఆఫీసర్లు ప్రతిరోజూ జన గణన ప్రక్రియను సమీక్షించాలని, తాము కూడా రోజువారీగా పర్యవేక్షణ జరుపుతామని అన్నారు. అందుబాటులో ఉన్న సిబ్బందితో నిర్దేశిత గడువు లోపు జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను మెరుగైన రీతిలో పూర్తి చేసేలా సన్నద్ధం చేయాలన్నారు. ప్రణాళికల రూపకల్పన, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల రూపకల్పనకు దోహదపడే జన గణన ప్రక్రియను నిబద్ధత, అంకితభావంతో నిర్వహించాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి,సిపిఓ బాలశౌరి, డిప్యూటీ సీఈవో స్వప్న, ఆర్డీఓలు రాజేందర్, దేవుజ, డిఇఓ వెంకటేశ్వర్లు, డి సి ఓ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



### వెలుగుమట్ల బాధితులకు

# న్యాయం చేసిన ప్రజా ప్రభుత్వం

**భూదాన్ భూముల వివాదానికి పరిష్కారం – అర్హులకు పట్టాలు**

**డిసెంబర్ 9న సీఎం చేతుల మీదుగా సామూహిక గృహప్రవేశాలు**

**ఖమ్మం ప్రతినిధి, మార్చి 11 (నినాదం):**

వెలుగుమట్ల భూదాన్ భూముల నిర్వాసితుల్లో అర్హులైన పేద కుటుంబాలకు ఇంటి స్థలాల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు అందజేశారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో 311 మంది లబ్ధిదారులకు భూదాన్ భూమిలో ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా, మరో 101 మంది అర్హులకు వారి సొంత గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.....ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి డిసెంబర్ 9న ముఖ్యమంత్రి చేతుల మీదుగా సామూహిక గృహప్రవేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పేదల కోసం పనిచేస్తున్న ప్రభుత్వంపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నప్పటికీ తమ లక్ష్యం పేదలకు న్యాయం చేయడమేనని స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..... మార్చి 1న ఇచ్చిన మాట ప్రకారం ఇంటి స్థలం లేని 311 మంది లబ్ధిదారులకు భూదాన్ భూమిలో పట్టాలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందించామని తెలిపారు. గతంలో పేదలను పట్టించుకోని ప్రతిపక్షాలు ఇప్పుడు విమర్శలు చేయడం తగదన్నారు. వెలుగుమట్ల కాలనీలో రోడ్లు, త్రాగునీరు, విద్యుత్, స్కూల్, ఫంక్షన్ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ వంటి మౌళిక వసతులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..... భూదాన్ భూముల పేరుతో పేదలను మోసం చేసిన దళారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేసి భూములను స్వాధీనం చేసుకున్నామని, అర్హులైన పేదలకు పట్టాలు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. వెలుగుమట్లలో మోడల్ కాలనీగా అభివృద్ధి చేసి అన్ని మౌళిక వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పారదర్శకంగా నిర్వహించిన సర్వే ద్వారా అర్హులైన 311 మందికి లేఔట్‌లో ప్లాట్లు కేటాయించి సాఫ్ట్‌వేర్ ద్వారా ర్యాండమైజేషన్ పద్ధతిలో పంపిణీ చేశామని తెలిపారు. ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ భూదాన్ భూముల పేరుతో పేదల నుంచి డబ్బులు వసూలు చేసిన ముఠాపై ఇప్పటికే కేసులు నమోదు చేసి పలువురిని అరెస్ట్ చేశామని, బాధితుల నుంచి వసూలు చేసిన డబ్బును తిరిగి రికవరీ చేసే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.






# దూసుకెళ్తోన్న నాని ఆయా షేర్ సాంగ్

నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ప్రస్తుతానికి 'ది పారడైజ్' అనే సినిమా రూపొందుతోంది. ఈ సినిమాను ఒక పూర్తిస్థాయి రా అండ్ రస్టిక సినిమాగా రూపొందిస్తున్నారు మేకర్స్. నాని కెరీర్‌లోనే మొట్టమొదటిసారిగా, ఎప్పుడూ ఊహించని విధంగా ఈ సినిమాలో ఒక రా అండ్ రస్టిక పాత్రలో కనిపిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్ బాగా వర్కవుట్ అయింది, ప్రేక్షకులలో అంచనాలు రేకెత్తించింది. ఇక తాజాగా రిలీజ్ అయిన 'ఆయా షేర్' సాంగ్ బాగా ప్రేక్షకులలోకి వెళ్ళింది. ముఖ్యంగా సాంగ్ భిన్నంగా ఉండడంతో, ఈ సాంగ్ వినేందుకు శ్రోతలు సైతం ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ సాంగ్ రాసిన లిరిక రైటర్ కాసర్ల శ్యామ్ మీడియాతో ఈ సాంగ్ విశేషాలు పంచుకున్నారు. అయితే ఈ విశేషాలు పంచుకుంటున్న క్రమంలో ఆయన ఈ సినిమాలో నాని నేపథ్యం గురించి చెప్పుకొచ్చారు. నిజానికి ఈ సినిమాలో నాని ఒక వేశ్యా వాటికలో ఉంటాడని ముందు నుంచి ప్రచారం జరుగుతూ వస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు నాని తెగ పేరును పొరపాటున కాసర్ల శ్యామ్ సంబోధించారు. ఈ తెగ 'సవారి తెగ' అని కాసర్ల శ్యామ్ చెప్పుకొచ్చారు. ఈ సాంగ్ చేయడం తనకు చాలా అదృష్టమని, 'దసరా' తర్వాత తనకు ఈ సినిమా కూడా అంత పేరు తెచ్చే సినిమా అవుతుందని ఈ సందర్భంగా ఆయన చెప్పుకొచ్చారు.

NINADAM CINEMA



### త్రిష, విజయ్‌లది

# వ్యక్తిగత వ్యవహారం

**నటి ఖుష్బు కామెంట్**

తమిళ స్టార్ నటుడు, తమిళ వెట్రీ కళగం అధినేత విజరు మరియు హీరోయిన్ త్రిషల వ్యక్తిగత జీవితంపై నటి, రాజకీయ నాయకురాలు ఖుష్బు సుందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఇటీవల చెన్నెలో జరిగిన ఒక వివాహ రిసెప్షన్‌కు విజయ్ త్రిష కలిసి ఒకే కారులో రావడం సోషల్ మీడియాలో పెద్ద దుమారం రేపిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా విజయ్ భార్య సంగీత విడాకుల కోసం కోర్టును ఆశ్రయించారనే వార్తల మధ్య వీరిద్దరూ కలిసి కనిపించడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ వివాదంపై ఖుషఉ్బ స్పందిస్తూ.. ఇది పూర్తిగా వారి వ్యక్తిగత విషయమని, దానిని భూతద్దంలో చూడాల్సిన అవసరం లేదని పేర్కొంది. విజరు, త్రిషల వ్యవహారంతో సామాన్య ప్రజలకు ఏం సంబంధం ఉంటుందో తనకు అర్థం కావడం లేదని.. అది వారి పర్సనల్ లైఫ్ అని, దానిని గౌరవించాలని సూచించింది. విజయ్ ప్రస్తుతం రాజకీయాల్లో చురుగ్గా ఉన్న నేపథ్యంలో ఈ వివాదం ఆయన ఇమేజ్‌పై ప్రభావం చూపుతుందా అని అడగ్గా.. ప్రజలు చాలా తెలివైన వారు. ఎవరికి ఓటు వేయాలో వారికి తెలుసు. వ్యక్తిగత జీవితాన్ని రాజకీయాలతో ముడిపెట్టడం సరికాదు అని తెలిపింది. నటులైనా, రాజకీయ నాయకులైనా వారు కూడా మనలాగే సాధారణ మనుషులని, వారి ప్రైవసీని దెబ్బతీయడం సరికాదన్నారు.




# మహేశ్ అభిమానులకు హరీష్ క్షమాపణలు




సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానులకు దర్శకుడు హరీష్ శంకర్ క్షమాపణలు చెప్పాడు. 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్ర ప్రమోషన్స్ సమయంలో జరిగిన ఒక చిన్న పొరపాటు ఈ వివాదానికి దారితీసిన విషయం తెలిసిందే. పవన్ కళ్యాణ్ అభిమాని ఒకరు ఎక్స వేదికగా ఈ సినిమా మహేష్ బాబు రికార్డులను బద్దలు కొట్టాలనే అర్థం వచ్చేలా ఒక పోస్ట్ చేశారు. దీనికి హరీష్ శంకర్ రిప్లై ఇవ్వడంతో మహేష్ బాబు అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన్ని ట్రోల్ చేయడం ప్రారంభించారు. ఈ వివాదం ముదరడంతో హరీష్ శంకర్ వెంటనే స్పందిస్తూ వివరణ ఇచ్చారు. షూటింగ్ పనుల్లో మరియు సెన్సార్ కార్యక్రమాల్లో బిజీగా ఉండటం వల్ల ఆ ట్వీట్‌ను పూర్తిగా చదవకుండానే, కేవలం అభిమాని ఉత్సాహాన్ని చూసి పొరపాటున స్పందించానని ఆయన పేర్కొన్నారు. తనకు మహేష్ బాబు అంటే ఎంతో గౌరవమని, గతంలో ఆయన నటించిన 'పోకిరి' సినిమా గురించి కూడా తాను ఎంతో పాజిటివ్‌గా మాట్లాడానని గుర్తుచేశారు. అంతేకాకుండా, రాజమౌళి– మహేష్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న సినిమా పెద్ద రికార్డులు సృష్టించాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. తన రిప్లై వల్ల ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే బేషరతుగా క్షమాపణలు కోరుతున్నానని హరీష్ శంకర్ ప్రకటించారు. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న సమయంలో తాను కావాలని ఇలాంటి వివాదాలు చేసే వ్యక్తిని కాదని ఆయన స్పష్టం చేశారు.

### జునైద్ ఖాన్‌తో

# సాయిపల్లవి జోడీ

**ఏక దిన్ ట్రైలర్ విడుదల**

బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ మరియు సౌత్ సెన్సేషన్ సాయి పల్లవి జంటగా నటించిన క్రేజీ చిత్రం 'ఏక దిన్'. ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందంవిడుదల చేసింది. ఈ సినిమాకు సునీల్ పాండే దర్శకత్వం వహిస్తుండగా ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. హీరోయిన్ కేవలం ఒకే ఒక రోజు హీరోతో ప్రేమలో గడపాలనే ఆసక్తికరమైన కథాంశంతో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం ద్వారా సాయి పల్లవి హిందీ తెరకు పరిచయం కాబోతోంది. రామ్ సంపత్ సంగీతం, అరిజిత్ సింగ్ గాత్రం ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం మే 1, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతోంది.



# ప్రభాస్‌తో ఎకో డైరెక్టర్ ఫోటో

**కొత్త మూవీ చర్చలంటూ హల్‌చల్**

ప్రస్తుతం సోషల్ మీడియాలో రెబల్ స్టార్ ప్రభాస్ మరియు మలయాళ సెన్సేషనల్ డైరెక్టర్ దిన్‌జిత్ అయ్యతాన్ కలిసి ఉన్న ఒక ఫోటో తెగ వైరల్ అవుతోంది. ఈ ఫోటో వీరిద్దరి కాంబినేషన్‌లో ఒక భారీ ప్రాజక్టు పట్టాలెక్కబోతుందనే వార్తలకు బలం చేకురుస్తుంది. ఇటీవల 'కిష్కింధ కాండం' మరియు 'ఏకో' వంటి విభిన్నమైన సైకలాజికల్ థ్రిల్లర్ చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన దిన్‌జిత్, స్వయంగా ప్రభాస్‌ను కలిసిన విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ప్రభాస్ ఆతిథ్యాన్ని, ముఖ్యంగా ఆయన వడ్డించిన రుచికరమైన 'ప్రాన్స్ బిర్యానీ'ని ప్రశంసిస్తూ దిన్‌జిత్ పెట్టిన ఇన్స్టాగ్రామ్ పోస్ట్ ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. ముఖ్యంగా ఈ సమావేశం వెనుక హోంబలే ఫిల్మ్స అధినేత విజరు కిరగందూర్ ఉండటం గమనార్హం.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787